స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 139 | బుధవారం, అక్టోబర్ 7, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 139 | WEDNESDAY, OCTOBAR 7, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00 |


పరిపాలనకు సంబంధించిన అంశాలపై

## గవర్నర్ చర్చలు

- ప్రజాప్రతినిధులు, అధికారుల ఆత్మీయ ఆహ్వానం
- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో
- స్వాగత కార్యక్రమం
- మెదక్ జిల్లా పర్యటనకు ప్రాధాన్యం

2 లో..





# ఇందిరమ్మ టవర్స్ ఏడాదిలోపే పూర్తి

- 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు
- పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు
- నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో పేదలకు గౌరవప్రదమైన గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను ఏడాదిలోపే పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో తొలి విడతగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌కు సహచర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గృహ కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రయోగాత్మకంగా చేపడుతున్న లక్ష ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో ఇందిరమ్మ టవర్స్ కీలక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణాలు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు ఏడాది గడువు నిర్దేశించిన ప్రభుత్వం పనులను నిర్ణీత సమయానికి ముందుగానే పూర్తి చేసే వారికి భారీ ప్రోత్సాహకాలను ప్రకటించిందన్నారు. ఒక నెల ముందుగా పనులు పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల వరకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. దీంతో నిర్మాణాల్లో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేసే అవకాశం మిగతా 2లో..

స్థానిక ఎన్నికల వ్యూహాలపై

# బాబు-పవన్ భేటీ

- కూటమి సమన్వయంపై సుదీర్ఘ చర్చ
- బీసీ రిజర్వేషన్ల విచారణకు ముందు రాజకీయ కసరత్తు
- క్షేత్రస్థాయి బలానికే ప్రాధాన్యమివ్వాలన్న సంకేతాలు



అమరావతి, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్య కీలక సమావేశం జరిగింది. మంగళవారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. అనంతరం ముగ్గురు నేతలు అల్పాహార సమావేశంలో పాల్గొంటూ రానున్న ఎన్నికలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పక్షాలు సమన్వయంతో ముందుకు సాగేందుకు మిగతా 2లో..

## 11నుంచి 20 వరకు శ్రీశైలం శరన్నవరాత్రి ఉత్సవాలు

- సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేసిన దేవస్థానం అధికారులు
- ఉత్సవ ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి

2 లో..




సీఈసీ జ్ఞానేశ్

# రాజీనామా చేయాలి

- విపక్షాల ఆందోళన తీవ్రం
- ప్రజాస్వామ్యం పరిరక్షణ పేరుతో ర్యాలీ
- కేంద్రంపై రాహుల్, ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సామాజిక మాధ్యమ వేదికలో చేసిన వ్యాఖ్యలో ఇక చాలు, రాజీనామా చేసే సమయం ఆసన్నమైంది" అంటూ ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో విపక్ష ఎంపీలు న్యూఢిల్లీలో నిర్వహించిన భారీ ర్యాలీ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ మిగతా 2లో..

# విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ వనరుల ఆధారం

- పులిచింతల జలవిద్యుత్ కేంద్రంలో భట్టి విక్రమార్క సమీక్ష
- వర్షాభావ పరిస్థితులపై అధికారులతో చర్చ
- నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపు



పులిచింతల, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించి విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పరిస్థితులపై ఉన్నతాధికారులతో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, జలవనరుల శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత విద్యుత్ అవసరాలు, ఉత్పత్తి సామర్థ్యం, భవిష్యత్తు కార్యాచరణ, వర్షాభావ పరిస్థితుల ప్రభావం వంటి అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ మిగతా 2లో..




## క్రిషాంక్ అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఆరోపణ
- రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

బీఆర్‌ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ అరెస్ట్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. మిగతా 2లో..

ప్రమాణాలే కాదు.. సురక్షిత

# రహదారులే లక్ష్యం

- 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50% తగ్గించాలి
- బ్లాక్‌స్పాట్లకు శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలు చూపాలి
- హైదరాబాద్–విజయవాడ ఎన్‌హెచ్–65ను 6+2 లేన్లకు విస్తరించాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రహదారి భద్రతకు సంబంధించిన ప్రమాణాలు, మార్గదర్శకాలు రూపొందించడం మాత్రమే సరిపోదని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి సురక్షితమైన రహదారులను నిర్మించడమే అసలైన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించే జాతీయ లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని నర్మద జిల్లా ఎక్తానగర్‌లో స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న చింతన్ శివిర్–2026 రెండో రోజు కార్యక్రమంలో 'సురక్షిత రహదారుల రూపకల్పన–ప్రమాణాల మిగతా 2లో..




## ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ఆర్థికంగా ఎదుగుతారు

- ఇందిరమ్మ ఇళ్లతో ఆస్తి విలువ పెరిగి పేదలకు ఆర్థిక భరోసా
- సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మిగతా 2లో..

# ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- 45 ఎకరాల భూమి ఎక్కడుందో తేల్చాలని అధికారులకు ఆదేశం
- అమరవీరుల కుటుంబాల కోసం ప్రత్యేక కాలనీ నిర్మాణానికి నిర్ణయం
- జూన్ 2లోగా కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య)



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలోని భూముల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో చేపట్టిన భూముల సర్వే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో ఉండగా.. రెవెన్యూ అధికారుల సర్వేలో 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. దీంతో రికార్డుల్లో కనిపించని మిగిలిన 45 ఎకరాల భూమి ఎక్కడుందో తేల్చాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో భూముల గుర్తింపు కోసం సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. భూముల సరిహద్దుల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రెవెన్యూ రికార్డులు సమర్పించాల్సిందిగా మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 139
బుధవారం
7 అక్టోబర్, 2026

## ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 325లోని భూమిని గుర్తించిన అనంతరం స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అదే భూమిలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం ప్రత్యేకంగా 'తెలంగాణ అమరవీరుల కాలనీ' నిర్మించాలని సీఎం ఆదేశించారు. అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన అన్ని సౌకర్యాలతో కాలనీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగించాలని ఆదేశించారు. జూన్ 2లోగా తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

## విద్యుత్ అవసరాలకు ప్రత్యామ్నాయ వనరులే ఆధారం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుందని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ విద్యుత్ డిమాండ్ దాదాపు 20 వేల మెగావాట్లకు చేరినప్పటికీ ప్రభుత్వం సమర్థవంతమైన ప్రణాళికతో ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా కొనసాగిస్తోందని పేర్కొన్నారు. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అవసరాలను సమన్వయం చేస్తూ నిరంతర విద్యుత్ అందించడం జరుగుతోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సంస్థలు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదు కాలేదని భట్టి విక్రమార్క తెలిపారు. దీనివల్ల జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గి జలవిద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడిందన్నారు. ముఖ్యంగా జలవిద్యుత్ కేంద్రాల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ పరిమాణం తగ్గినప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఉష్ణ విద్యుత్ కేంద్రాలు, ఇతర విద్యుత్ ఉత్పత్తి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించి రాష్ట్ర అవసరాలను తీర్చడం జరుగుతోందని వివరించారు. పులిచింతల విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి పరిస్థితులు, యంత్రాల పనితీరు, నీటి లభ్యత, విద్యుత్ పంపిణీ విధానాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. భవిష్యత్తులో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇంధన నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. తాగునీటి అవసరాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సాగునీరు, తాగునీటి అవసరాల మధ్య సమతుల్యత పాటిస్తూ నీటి నిర్వహణ చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ నీటి వనరులను పొదుపుగా వినియోగించి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, తాగునీటి అం దుబాటు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమని పేర్కొంటూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని భట్టి విక్రమార్క సూచించా రు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ఆర్థికంగా ఎదుగుతారు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి గాజులరామారంలో 480 ఇళ్లతో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో భూముల ధరలు భారీగా పెరిగినప్పటికీ.. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఎంత వ్యయమైనా భరించాలనే నిర్ణయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన అనంతరం వాటి విలువ రూ.50 లక్షలకు పైగా ఉండే అవకాశం ఉందని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఆస్తి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తోడ్పడుతుందని చెప్పారు. జీవితంలో సొంత ఇల్లు కలిగి ఉండటం అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. కొత్తగా నిర్మించే ఇందిరమ్మ టవర్స్ సముదాయాల్లో ఆలయాలు, మసీదులు, చర్చిల వంటి ప్రార్థనా మందిరాల నిర్మాణానికి ప్రత్యేక స్థలం కేటాయించే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. క్యూర్ పరిధిలోని కాలుష్య పరిశ్రమలను వెలుపలికి తరలించి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందేలా చర్యలు తీసుకుంటున్నామని శ్రీధర్‌బాబు తెలిపారు.

# స్థానిక ఎన్నికల వ్యూహాలపై చంద్రబాబు-పవన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య అవగాహనతో సీట్ల పంపిణీ చేపట్టడంతో పాటు ప్రతి ప్రాంతంలో బలమైన అభ్యర్థులను నిలబెట్టే అంశంపై అభిప్రాయాలు పంచుకున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. శాతం లెక్కలు లేదా పార్టీ ప్రాతిపదిక కంటే క్షేత్రస్థాయిలో బలం ఉన్న నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలనే అంశంపై సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. స్థానిక పరిస్థితులు, ప్రజాభిప్రాయం, పార్టీ బలం ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేపట్టాలని నేతలు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలుపే ప్రధాన లక్ష్యంగా కూటమి పక్షాలు కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించినట్లు సమాచారం. మొదటి దశలో జరగనున్న నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలపై ప్రత్యేకంగా సమీక్ష జరిగినట్లు తెలుస్తోంది. ఎన్నికల నిర్వహణ, ప్రచార ప్రణాళికలు, స్థానిక నాయకత్వ సమన్వయం, అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కూటమి పక్షాల మధ్య ఎలాంటి విభేదాలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించే దిశగా చర్చలు సాగినట్లు సమాచారం. ఇదే సమయంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం దాఖలు చేసిన ప్రత్యేక అనుమతి పిటిషన్‌పై రానున్న శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. న్యాయస్థానం తీర్పు అనంతరం స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకునే అవకాశముందని నేతలు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండేలా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయడం, కూటమి బలాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## 11-20వరకు శ్రీశైలం శరన్నవరాత్రి ఉత్సవాలు



**అమరావతి, (వార్త వేదిక సూర్య):**

శ్రీశైల శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల విశిష్టత, భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లపై సీఎంకు వివరించారు. ఆలయ బోర్డు ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కలిసి ముఖ్యమంత్రిని కలిశారు. శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానానికి చెందిన ఆలయ పండితులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీస్సులు అందించారు. ముఖ్యమంత్రి భక్తి శ్రద్ధలతో స్వీకరించి ఆలయ అభివృద్ధి, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు శుభాకాంక్షలు తెలిపారు. దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, తాగునీరు, రవాణా, భద్రత, పారిశుధ్య సదుపాయాలను సమకూర్చాలని సూచించినట్లు సమాచారం. ఉత్సవాల నిర్వహణలో సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచనలు చేసినట్లు తెలిసింది. శ్రీశైలం దేవస్థానం ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రతి సంవత్సరం జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు దేవస్థానం సన్నాహాలు చేస్తోంది. అక్టోబర్ 11 నుంచి ప్రారంభమయ్యే ఈ మహోత్సవాలు 20వ తేదీ వరకు వైభవంగా కొనసాగనున్నాయి. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడంతో పాటు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేందుకు దేవస్థానం కృషి చేస్తోంది. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు.

## ఎల్‌నినోపై నివేదిక నెలాఖరులోగా సిద్ధం

**హైదరాబాద్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన పరి స్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహించి అక్టోబర్ నెలాఖరులోగా నివేదిక సిద్ధం చేయాలని ప్రధా న కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదే శించారు. వర్షపాతం లోటు, వ్యవసాయ రంగంపై ప్రభావం, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి లభ్యత తదితర అంశాలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన, అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేసి వాస్తవ పరిస్థితులను ప్రతిబిం బించేలా నివేదిక రూపొందించాలని సూచించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిన వర్షాకాలానికి సంబంధించిన వర్షపాతం గణాం కాలు, వివిధ శాఖల నివేదికలు, క్షేత్రస్థాయి పరి స్థితులను పరిగణనలోకి తీసుకుని అధ్యయనం చేపట్టాలని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. వర్ష పాతం పరిస్థితులతో పాటు 12 కీలక ప్రమాణాల ను పరిశీలించి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంపై ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేయాలని అధి కారులకు సూచించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూ గర్భ జలాలు, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖలతో పాటు ఇతర సంబంధిత విభాగాలు ఈ నివేదిక తయా రీలో భాగస్వామ్యం కానున్నాయి. జిల్లాల వారీ గా వర్షపాతం, పంటల పరిస్థితి, నీటి వనరుల లభ్యత, గ్రామీణ ప్రాంతాల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై సమగ్ర సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఈ ఏడాది రాష్ట్రంలో వర్షాకాలం సాధారణ స్థాయికి చేరుకోకపోవడంతో పలు జిల్లాల్లో వర్షా భావ పరిస్థితులు కని పిస్తున్నాయి. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రానికి సాధారణంగా కురవాల్సి న వర్షపాతంతో పోలిస్తే సుమారు 17 శాతం లోటు నమోదైనట్లు వాతావరణ గణాంకాలు సూచిస్తున్నాయి. పలు జిల్లాల్లో వ్యవసాయం, తాగునీటి వనరులపై దీని ప్రభావం కనిపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావంపై రాజకీయ పార్టీలతో చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వ హించేందుకు సన్నాహాలు చేస్తోంది.

## క్రిషాంక్ అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక మాధ్యమ వేదికగా చేసిన వ్యాఖ్యల్లో రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎనుముల కుటుంబానికి సంబంధించిన అవినీతి అంశాలను ఆధారాలతో ప్రశ్నించినందుకే మన్నె క్రిషాంక్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విభిన్న అభిప్రాయాలను వ్యక్తం చేసే వారిని అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంగా మారిందని విమర్శించారు. దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆశిస్తున్న రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన సమయంలో నిరంకుశ ధోరణిని ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతూనే తెలంగాణలో మాత్రం భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార దుర్వినియోగం జరుగుతోందని, ప్రతిపక్ష నాయకులను వేధించడం సాధారణంగా మారిందని అన్నారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను ఇతర పార్టీల్లోకి ఆహ్వానించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ తరచూ ఎన్నికల వ్యవస్థ, ఓటర్ల హక్కుల గురించి మాట్లాడుతున్నప్పటికీ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆధారాలతో ప్రశ్నించిన వారిపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలను ఎదుర్కోలేక అరెస్టుల మార్గాన్ని ఎంచుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష గొంతుకలను అణచివేసే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మన్నె క్రిషాంక్ అరెస్ట్ అంశంపై పార్టీ న్యాయపరంగా, రాజకీయపరంగా పోరాడుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవించి రాజకీయ కక్షసాధింపు చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## ప్రమాణాలే కాదు.. సురక్షిత రహదారులే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నుంచి అమలు వరకు' అంశంపై జరిగిన ప్రత్యేక సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించి కీలకోపన్యాసం చేశారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించడం మాత్రమే పరిష్కారం కాదని మంత్రి స్పష్టం చేశారు. అక్కడ శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలను అమలు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం సంభవించే అవకాశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. డిజైన్ నుంచి నిర్మాణం, నిర్వహణ వరకు ప్రతి దశలోనూ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. రహదారి భద్రత ఆడిట్లను ఒకసారి నిర్వహించే ప్రక్రియగా కాకుండా డిజైన్ దశ నుంచి రహదారి ప్రారంభించిన తర్వాత కూడా నిరంతరం కొనసాగించాలని సూచించారు.

### ఎన్‌హెచ్–65 విస్తరణపై ఆందోళన

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి–65పై నిత్యం జరుగుతున్న ప్రమాదాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 17 బ్లాక్‌స్పాట్లను గుర్తించి ఫ్లైఓవర్ల నిర్మాణం చేపడుతున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న నాలుగు లేన్ల రహదారిపై ట్రాఫిక్ భారం విపరీతంగా పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్–విజయవాడ ఎన్‌హెచ్–65ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 6+2 లేన్లకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాన్ని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు, త్వరలో కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రహదారుల నిర్మాణంలో భూసేకరణ, రైట్ ఆఫ్ వే అందుబాటులో ఉండటం అత్యంత కీలకమని కోమటిరెడ్డి అన్నారు. సరైన జంక్షన్లు, తగిన విజిబిలిటీ, సర్వీస్ రోడ్లు, పాదచారుల సౌకర్యాలు కల్పించాలంటే అవసరమైన మేరకు భూమి అందుబాటులో ఉండాలని చెప్పారు. అనియంత్రిత మీడియన్ ఓపెనింగ్స్, నేరుగా ఇళ్లకు, వాణిజ్య సంస్థలకు ఇచ్చే ప్రవేశ మార్గాలు, సరిగా డిజైన్ చేయని కూడళ్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. పట్టణాలు, గ్రామాల మీదుగా వెళ్లే హైవేలపై పాదచారుల క్రాసింగ్‌లు, ఫుట్‌పాత్‌లు, బస్‌బేలు, లైటింగ్, సైన్‌బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

### నిర్మాణ నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ

డిజైన్ ఎంత సురక్షితంగా ఉన్నా నిర్మాణ నాణ్యత లోపిస్తే ప్రయోజనం ఉండదని మంత్రి అన్నారు. నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, రహదారి మార్కింగ్‌లు, సైన్‌బోర్డులు, క్రాష్ బ్యారియర్లు, డ్రైనేజీ, పేవ్‌మెంట్ నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. నిర్మాణ, నిర్వహణ సమయంలో వర్క్‌జోన్ భద్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. సరైన ట్రాఫిక్ నిర్వహణ, బ్యారికేడింగ్, లైటింగ్, హెచ్చరిక బోర్డులు, సురక్షిత డైవర్షన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థలు, సీసీటీవీ నిఘా, ప్రమాద గుర్తింపు వ్యవస్థలు, వేగ నియంత్రణ, జీఐఎస్ ఆధారిత సేఫ్టీ మ్యాపింగ్, డ్రోన్లు, డిజిటల్ రోడ్ ఇన్వెంటరీ వంటి సాంకేతికతలను విస్తృతంగా వినియోగించాలని మంత్రి సూచించారు. రోడ్డు భద్రతకు ప్రత్యేక నిపుణుల వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. కీలక రహదారులు ప్రారంభించే ముందు భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలయ్యాయా లేదా పరిశీలించేందుకు స్వతంత్ర 'రోడ్డు భద్రత అంబుడ్స్‌మన్' లేదా భద్రతా ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించవచ్చని సూచించారు. స్వీడన్ అమలు చేస్తున్న 'విజన్ జీరో' విధానం, ఆస్ట్రేలియా అనుసరిస్తున్న 'సేఫ్ సిస్టమ్' విధానం నుంచి భారత్ నేర్చుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. అమెరికా ఫెడరల్ హైవే అడ్మినిస్ట్రేషన్ అనుసరిస్తున్న రహదారి భద్రతా విధానాలు, సాంకేతిక మార్గదర్శకాలను భారత పరిస్థితులకు అనుగుణంగా స్వీకరించవచ్చన్నారు.

### దేశంలో ప్రమాద మరణాలు ఆందోళనకరం

2023లో దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 1,72,890 మంది మరణించారని మంత్రి తెలిపారు. తెలంగాణలో అదే ఏడాది 7,660 మంది ప్రాణాలు కోల్పోయారని, దేశవ్యాప్తంగా నమోదైన ప్రమాద మరణాల్లో ఇది 4.4 శాతమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు స్వీకరించి, రాష్ట్ర ప్రభుత్వాలు క్రమం తప్పకుండా రోడ్డు భద్రతా సమావేశాలు నిర్వహించి ప్రమాదాలను విశ్లేషించాలని, బ్లాక్‌స్పాట్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. చింతన్ శివిర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు అంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారుల రూపకల్పన, నిర్మాణంలో భద్రత, నిర్వహణలో భద్రత, డేటా–సాంకేతికత వినియోగం, నిరంతర సమీక్ష–మెరుగుదలపై దృష్టి పెట్టాలన్నారు. హైవే ప్రాజెక్టు విజయాన్ని ఎన్ని కిలోమీటర్ల రహదారి నిర్మించాం అన్నారు.

## సీఈసీ రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం తటస్థంగా వ్యవహరించడం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సంస్థలు అధికార పక్షానికి అనుకూలంగా పనిచేస్తున్నాయని కాంగ్రెస్ సహా పలు పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై విపక్షాల విమర్శలు మరింత ముదిరాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు క్రమంగా బలహీనపడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం ఉండేలా వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల సంఘం పనితీరు ప్రజాస్వామ్యానికి హానికరంగా మారుతోందని ఖర్గే ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రభావంతోనే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ ఆయన విమర్శించారు. ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిష్ఠ దెబ్బతింటే దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విపక్ష కూటమి ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ర్యాలీలో పలువురు ఎంపీలు, జాతీయ స్థాయి నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. అయితే విపక్షాల ఆరోపణలపై ఎన్నికల సంఘం నుంచి వెంటనే స్పందన వెలువడలేదు. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య ఈ వ్యవహారం దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయత, ప్రజాస్వామ్య పరిరక్షణ అంశాలు రానున్న రోజుల్లో మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం కనిపిస్తోంది.

## ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 7 వేలకుపైగా దరఖాస్తులు అందాయని, క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 5,218 మంది అర్హులుగా గుర్తించినట్లు మంత్రి వివరించారు. అర్హులైన వారిలో పూర్తి పారదర్శకతతో లక్కీ డ్రా నిర్వహించి తొలి విడతలో 480 కుటుంబాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించామని, ప్రతి లబ్ధిదారుడికి సంబంధిత ధ్రువపత్రాలు అందజేస్తామని చెప్పారు. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత జోక్యాలకు తావు లేకుండా వ్యవస్థను రూపొందించినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం కేటాయించిన 480 ఇళ్లతో కార్యక్రమం ముగిసిపోదని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు. మరో మూడు విడతల్లో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, గృహనిర్మాణ శాఖ భూములను కూడా గుర్తించి పేదలకు మరిన్ని ఇళ్లు నిర్మించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇప్పటికే హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ టవర్స్ కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేదల జీవన ప్రమాణాలను పెంచే సామాజిక మార్పు కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. సొంత ఇంటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలకు ఇది భరోసా కల్పిస్తుందని అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తాము సొంతంగా నిర్మించుకున్న ఇంటిలా భావించేలా అత్యుత్తమ ప్రమాణాలతో ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. పేదవాడి సొంతింటి కలను హామీలకే పరిమితం చేయకుండా కార్యరూపంలోకి తీసుకువస్తున్న ప్రభుత్వం ఇదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజల చిన్న చిన్న ఆశయాలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించే వరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులుపాల్గొన్నారు.

## పరిపాలనకు సంబంధించిన అంశాలపై గవర్నర్ చర్చలు

ప్రజాప్రతినిధులు, అధికారుల ఆత్మీయ ఆహ్వానం
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో స్వాగత కార్యక్రమం
మెదక్ జిల్లా పర్యటనకు ప్రాధాన్యం

**మెదక్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మెదక్ జిల్లా పర్యట న సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఘన స్వాగతం లభించింది. జిల్లాకు చేరుకున్న గవర్నర్‌కు మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యుడు ఎం. రఘునందన్ రావు, శాసనసభ్యుడు మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా పోలీసు అధికారి డి.వి. శ్రీనివాసరావు తదితరులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. గవర్నర్ పర్యటన నేపథ్యం లో జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, పరిపాలనకు సం బంధించిన అంశాలపై కూడా చర్చలు జరిగినట్లు సమాచారం. మెదక్ జిల్లా పరిపాలనా వ్యవస్థ, అభివృద్ధి కార్యక్రమాలపై గవర్నర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలను తెలుసుకునే అవకాశం ఈ పర్యటన ద్వారా లభించిందన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అధికారులు గవర్నర్‌కు వివరించినట్లు తెలి సింది. ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన సాగిం చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పకడ్బం దీగా నిర్వహించినట్లు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 06(వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా త్వరలో జరగనున్న వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆత్మకూరు (ఎం) మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం యువతను, నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరిట ఎన్నో హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.విద్యావంతులు, యువత ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలని, తమ నిరసనను వ్యక్తం చేయడానికి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను వేదికగా మార్చుకోవాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్ తక్షణమే ఓటరుగా నమోదు చేసుకోవాలని, బీఆర్ఎస్ శ్రేణులు మరియు కేహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, 'ఇండియా' కూటమి భారీ ధర్నా

**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 06 (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఓట్ల చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలను నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి నాయకులు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, ఎస్పీ పార్టీల శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా అపహాస్యం చేస్తున్నారని నాయకులు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, ఇతర మిత్రపక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ టీచర్లు ఆశా వర్కర్లకు ఘన సన్మానం

### బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవ'



**మోటకొండూరు, అక్టోబర్ 6 (వార్త వేధిక సూర్య):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవలో మైలురాళ్లను పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా మండలంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మోటకొండూరు మండలములోని చాడ, ముత్తిరెడ్డిగూడెంతో పాటు మండలంలో పలు అంగన్వాడి కేంద్రాల్లో సమాజ ఆరోగ్య పరిరక్షణ, చిన్నారుల ఎదుగుదలకు అంకితభావంతో సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిరంతరం శ్రమిస్తున్న వారి సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

## జోరుగా సాగుతున్న వారాంతపు సొంత

**అడ్డగూడూర్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య)**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం కోటమర్తి గ్రామంలో వారంతపూ సొంత జోరుగా సాగుతుంది. గత మూడు వారాలుగా ప్రతి మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కూరగాయలు, పండ్లు, హోటల్లతో సందడిగా మారుతుంది. మేజర్ గ్రామపంచాయతీ కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉండడంతో వారాంతపు సంత వ్యాపార కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది. రాబోయే రోజులలో కూరగాయలు, పండ్లు, మిర్చి వ్యాపారంతో పాటు పశువులు, గేదెలు,మేకలు, గొర్రు, నిత్యవసర సరుకుల, బట్టల దుకాణాల విక్రయ వ్యాపారాల కేంద్రంగా మారుతుంది. ఈ సంత వలన సొంత ఊరు వాళ్లు హోటల్లు, చిరు వ్యాపారులు గా నిర్వహిస్తుండడంతో ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలి..

- సిఇసి రాజీనామా చేయాలి
- ఓటు హక్కు పరిరక్షణ కోసం భువనగిరి కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ శ్రేణుల భారీ ధర్నా
- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారంటూ నేతల ఆరోపణ.. అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం

**భువనగిరి టౌన్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):**

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిలిపివేయాలని, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది: బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతిపౌరుడికి లభించిన రాజ్యాంగ హక్కు అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్లపేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత పాటించాలని, తొలగించిన పేర్లను పరిశీలించి అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

**ఓటర్ల హక్కులతో ఆటలాడొద్దు: కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పౌరుల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించే విధంగా చర్యలు ఉండకూడదన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం ఉండేలా ఎన్నికల సంఘం వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర పరిశీలన జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి పోరాడుతుందని తెలిపారు.



**మహిళలు, యువత ఓటు హక్కుకు భంగం కలగొద్దు: శోభారాణి**

రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో పౌరుల భాగస్వామ్యానికి ప్రాథమిక హక్కు అన్నారు. ముఖ్యంగా మహిళలు, యువత, పేదలు, అణగారిన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పేర్కొన్నారు.

**ఓటర్ల జాబితాపై సమగ్ర పరిశీలన అవసరం: ఎండీ అవేస్ ఉల్ రహమాన్**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేస్ ఉల్ రహమాన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను రూపొందించాలని డిమాండ్ చేశారు.

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు**

ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్షాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల సదనం భవనం ప్రారంభం

### బాలికల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి టౌన్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):**



బాలల సంక్షేమం, భద్రత, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నూతనంగా నిర్మించిన బాల సదనం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాల సదనంలోని బాలికలతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వసతులు, విద్య, భోజనం, వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. బాల సదనంలో పిల్లలకు మెరుగైన వసతి, విద్య, రక్షణ, సంరక్షణ అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లలు ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**పిల్లల భవిష్యత్‌పై ప్రత్యేక దృష్టి**

అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల సదనంలో పిల్లలకు సురక్షితమైన వాతావరణంతో పాటు విద్య, ఆరోగ్యం, పోషకాహారం, మౌలిక వసతులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బాలికల భద్రత, మానసిక వికాసానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ ఉల్ రహమాన్ మాట్లాడుతూ ప్రతి బాలుడు, బాలికకు సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పిల్లల్లో పుస్తక పఠనం, జ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బాల సదనంలోని పిల్లల భవిష్యత్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి చ. శ్రీనివాస్, డీఈ శివకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీరేఖ–బాబురావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా మానుకోవాలి

**భువనగిరి టౌన్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):**



తనపై బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తోందని భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. తాను రేవంత్ రెడ్డి సోదరుల గురించి మాట్లాడినట్లు చూపించేలా తన వీడియోను టాంపరింగ్ చేసి బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఎంపీ ఆరోపించారు. తన వాయిస్ లేదా వీడియోను ఎవరైనా టాంపరింగ్ చేసి ప్రచారం చేస్తే వారిపై కేసులు నమోదు చేయిస్తానని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు గతంలో చేసినట్లు తాను ఆరోపిస్తున్న అంశాలను ప్రజల ముందుకు తీసుకువస్తుండటాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అధికార పక్షం తప్పులు చేస్తే ప్రతిపక్షం ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడిగా, మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్నందున తన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## బీవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం శ్రీకాంత్

**యాదాద్రి భువనగిరి జిల్లా, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలానికి చెందిన గడ్డం శ్రీకాంత్ బహుజన విద్యార్థి ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాడేందుకు నూతనంగా ఈ ఫోరంను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల హక్కుల సాధన కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం సామాజిక ఉద్యమంలో బీవీఎఫ్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

## 'సేవా జ్యోతి' బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

### బీజేవైఎం సన్నాహక సమావేశంలో మండల ఇన్‌చార్జి మచ్చ వివాకర్




**మోటకొండూరు, అక్టోబర్ 6 (వార్త వేధిక సూర్య):**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా అక్టోబర్ 7న నిర్వహించే 'సేవా జ్యోతి' బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ మండల ఇన్‌చార్జి మచ్చ వివాకర్ కోరారు. భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివాకర్ మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ స్ఫూర్తితో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బుధవారం జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిర్ర రవీందర్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లగ అశోక్, వార్డు సభ్యులు రేగు మల్లేష్, ఆలేటి నాగరాజు, సీనియర్ నాయకులు బాల నరసింహులు, శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కోతలు.. ప్రజలకు వాతలు!

- దసరా, దీపావళి పండుగల వేళ ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం సరికాదు
- రూ.5,420 కోట్ల ట్రూ-అప్ ఛార్జీల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి: సుర్వి యాదయ్య గౌడ్

**హైదరాబాద్ జిల్లా, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):**




పండుగల సమయంలో ఏ ప్రభుత్వమైనా ప్రజలకు శుభవార్తలు చెప్పి ఉపశమనం కల్పించాల్సి ఉంటుందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దసరా, దీపావళి పండుగల ముందు విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపే నిర్ణయం తీసుకుందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం ప్రకారం నవంబర్ 2026 నుంచి వ్యవసాయేతర విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ–అప్ ఛార్జీలను వసూలు చేయనున్నారు. నవంబర్‌లో యూనిట్‌కు 30 పైసలు, అనంతరం యూనిట్‌కు 50 పైసల చొప్పున అదనపు ఛార్జీలు విధించనున్నట్లు తెలిపారు. "పండుగల వేళ ప్రజలకు బహుమతులు ఇవ్వాల్సింది పోయి కరెంట్ బిల్లుల రూపంలో భారం మోపడం ఎంతవరకు సమంజసం?" అని సుర్వి యాదయ్య గౌడ్ ప్రశ్నించారు. ప్రజలపై ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయాల భారం ఉందని, ఇప్పుడు విద్యుత్ బిల్లులపై అదనపు ఛార్జీలు విధించడం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు మరింత భారంగా మారుతుందని అన్నారు. రైతులకు సంబంధించిన రూ.2,214.99 కోట్ల ట్రూ–అప్ మొత్తాన్ని ప్రభుత్వం భరించనున్నప్పటికీ, మిగిలిన రూ.5,420.23 కోట్లను ఇతర వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నారని పేర్కొన్నారు.

## సౌత్ జోన్ వాలీబాల్ జట్టుకు ఉదయ్ కిరణ్ ఎంపిక

**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 06 (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం వాలీబాల్‌లో తనదైన శైలిలో రాణిస్తూ ప్రతిభను చాటుతున్న సర్వేపల్లి గ్రామానికి చెందిన సుంకిశాల ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మక సౌత్ జోన్ వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారు. తనఅత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకుంటున్న ఉదయ్ కిరణ్, సౌత్ జోన్ జట్టుకు ఎంపిక కావడం ఇది వరుసగా రెండోసారి కావడం విశేషం. నిరంతర సాధన, కఠోర శ్రమ, చెక్కుచెదరని పట్టుదలతో వాలీబాల్ క్రీడలో రానిస్తూ మరోసారి సౌత్ జోన్ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు క్రీడాభిమానులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి: 2
సంచిక: 139
బుధవారం
7 అక్టోబర్, 2026

# రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయండి

**ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య**

**కలెక్టర్ అనురాగ జయంతి**



యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తృతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల షామెల్ అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్ సద్ది వెంకట రెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, కోశాధికారి ఎంఏ రహీం ,రాష్ట్ర మేనేజింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ జి. లక్ష్మీ నరసింహ రెడ్డి తమ డైరెక్టర్లతో మంగళవారం భువనగిరి, ఆలేరు ,తుంగతుర్తి ఎమ్మెల్యేలను వేరువేరుగా తమ నివాసాల వద్ద కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ అట్టడుగు పేద ప్రజలకు రెడ్ క్రాస్ సేవలు అందించాలని సూచించారు. కేంద్రంలో నిర్మించ తలపెట్టిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ,కార్యాలయం భవనం కోసంతమ సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. కొత్తగాఎన్నికైన పాలకవర్గాన్ని దృశ్యాలువలతో వారు సన్మానించి, అభినందించారు.

**రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తాము**

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన నూతన పాలకవర్గ మొదటి సమావేశం జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు అనురాగ జయంతి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కార్యాలయ నిర్మాణం కోసం తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు .జిల్లాలో విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో నూతన పాలకవర్గం కొత్త ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. ప్రతినెల మొదటి మంగళవారం రెడ్ క్రాస్ సమావేశాలు నిర్వహించుకొని భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు పెంచాలన్నారు. ఈ కార్యక్రమానికి వివేరా హోటల్ లో పోలీస్ అథారిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీ కలిసింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులను శాలువలు కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ,అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ,డిపిఓ శ్రీనివాసరెడ్డి, మేనేజింగ్ కమిటీ డైరెక్టర్లు రామ్ రెడ్డి, పూర్ణచంద్ర రాజు, కుక్కటపు చంద్రశేఖర్,కే ప్రభాకర్ రెడ్డి ,సిహెచ్ సోమ నరసింహ చారి, లావణ్య ,జే అంజయ్య, డాక్టర్ అనిల్ కుమార్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం నూతనంగా గెలిచిన పాలకవర్గానికి జిల్లా కలెక్టర్ గుర్తింపు పత్రాలను అందజేశారు.



## యాదాద్రి భువనగిరి

### ఇండియన్ రెడ్ క్రాస్ డైరెక్టర్ గా కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



అడ్డగూడూర్, అక్టోబర్ 6(వార్తా వేదిక సూర్య)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా మేనేజింగ్ డైరెక్టర్ గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో అడ్డగూడూరు మండలంలోని చౌల్ల రామారం గ్రామానికి చెందిన కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు ఆనందిస్తున్నానని రెడ్ క్రాస్ సేవలను సమాజ సేవలో ముందుకు తీసుకెళ్లేందుకు నా శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు

**పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం**



తుర్కపల్లి ,అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య )

తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ సీత రాజు గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .సత్య సాయి బాబా సేవ సమితి సభ్యులు గడ్డి మైసమ్మ దేవాలయం ఉత్సవాల కోసం పనులను చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ్యా నాయక్, భూసాని వెంకటేష్ ,మంగలి వెంకటేష్, పనిగట్ల లక్ష్మణ్ గౌడ్, మహాదేవుని భాను ప్రకాష్, ఎర్రవెల్లి గాలయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, లంకల రంజిత్, సత్య సాయిబాబా సేవా సమితి అధ్యక్షుడు చింత లక్ష్మయ్య ,గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

### మద్యపాన నిషేధం గురించి సర్పంచ్ కు వినతిపత్రం



అడ్డగూడూర్, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య)

అడ్డగూడూరు మండలంలోనీ కోటమర్తి గ్రామంలో మద్యం అమ్మకదారుల సంఖ్య రోజు,రోజుకు పెరుగుతూ విపరీతంగా మద్యం అమ్మడం వల్ల, మద్యపానం నిషేధం గురించి గ్రామ యువత గ్రామ సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఈ విషయం అందరికీ నచ్చిన విషయం అయినప్పటికీ,అతి త్వరలో ఈ విషయంపై మహిళా సంఘాల ను, యువతను, వార్డు సభ్యులను, గ్రామ పెద్దలతో మాట్లాడి తగు కార్యచరణ తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ పై చెత్త వేస్తే జరిమానా



మోత్కూరు, అక్టోబర్ 6 ( వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ పరిధిలో డివైడర్ మధ్యలో పెరిగిన పిచ్చి మొక్కలు , చెదారాన్ని మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. డివైడర్ మధ్యలో వ్యాపారులు చెత్త వేస్తున్నట్లు గుర్తించామని మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య తెలిపారు. ఇకపై చెత్త ఎవరైనా వేస్తే మున్సిపల్ చర్యలు తోపాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించని కోరారు.ఈ మున్సిపల్ సిబ్బంది నాగరాజు నర్సింహ్మా చారి తదితరులు పాల్గొన్నారు.

### పాటిమట్లలో బస్సులు ఆపాలని డీఎంకు వినతి

మోత్కూరు, అక్టోబర్ 6 ( వార్త వేదిక సూర్య);



మండలంలోని పాటిమట్ల గ్రామంలో పాత బస్టాండ్ వద్ద బస్సులు ఆపాలని ఆ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్ దండే బోయిన సత్తయ్య, మహేశ్వరం వెంకన్న సంజీవరెడ్డి లు తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కు. మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత బస్టాండ్ వద్ద బస్సులు ఆగకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బియ్యం దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించి ఆ బస్టాండ్ ను ఎస్ ఆర్ (బస్ టికెట్ల) పై ఎన్రోల్ చేయించారు. ఈ బస్టాండ్ వద్ద బస్సులు ఆపడానికి కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్, బీసీ సంక్షేమ సంఘం మంత్రి హూ ఇస్ ది దోర్నాల వేణుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణ శంకుస్థాపన

**శంకుస్థాపన చేసిన జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి**

మోటకొండూరు, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):



యాదాద్రి-భువనగిరి జిల్లా మోట కొండూర్ మండలం కొండాపూర్ గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి మంగళవారం రోజున శంకుస్థాపన చేశారు. ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మహిళా సంఘం భవనం కోసం రూ. 10 లక్షల రూపాయలు మంజూరు కావడం పట్ల గ్రామ మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి యాదాద్రి-భువనగిరి జిల్లా సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, మహిళా సంఘాలకు సొంత భవనం ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం ఉపసర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి, సీసీ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి కోటేష్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, వీడియో సిరిపంగా భాష, మహిళా సంఘం అధ్యక్షురాలు పంజాల రోస, మనమ్మ, విజయ, అలివేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మబ్బు మహేష్ జన్మదిన వేడుకలు

మోత్కూరు, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):



ఆపదలో ఉన్న వారి మబ్బు మహేష్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలిచాయని ఆ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా మహేష్ జన్మదిన వేడుకలను ఆ ఫౌండేషన్ ప్రతినిధులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు మహంకాళి భిక్షం ఆ ఫౌండేషన్ ప్రతినిధులు కూరెళ్ళ ఉదయ్, కే నరేందర్, మత్స్యగిరి, నరేష్, రాజు, యాకన్న పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం నడకే మన బలం

**ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ బిర్లా ఐల్లయ్య గారు**



తుర్కపల్లి అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ బిర్లా ఐలయ్య గారు దత్తయ్యపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు మార్నింగ్ కార్యక్రమం దత్తాయ పల్లి గ్రామ సర్పంచ్ శ్రీ జేరిపోతుల కరుణాకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో దత్తాయి పల్లి గ్రామ ఉపసర్పంచ్ జిట్ట బాలకృష్ణ గారు, వార్డు సభ్యులు, ఎంపీడీవో లెంతలగీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పి ఆర్ ఏ ఈ, హౌసింగ్ ఏఈ, విద్యుత్ ఏఈ,గొప్ప లింగారెడ్డి (విజయ ఫార్మా) మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, చాలా భాస్కర్ రెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, దత్తాయ పల్లి గ్రామంలో సీసీ కెమెరాల దాత గారు, దేవరుప్పల ఐలయ్య, ఎరుకల వెంకటేష్ గౌడ్, దేవరుప్పల మల్లేష్, నల్ల రాజు, గుంటి రాజు, దానబోయిన నవీన్ (గ్రామ శాఖ అధ్యక్షులు), కొడారి పావని పరమేష్, దానబోయిన పోచాలు రాణి, గొప్ప కొండల్ రెడ్డి, కొండం నాగరాజు, దానబోయిన బొంద, నరేష్, కరుణాకర్, దేవరుప్పల ఐలయ్య, శ్రీను గాద మల్లేష్, పల్లపు రుక్మయ్య, గుండా దశరథ, జేరి పోతు పోతుల చంద్రయ్య, కోట భాస్కర్, ప్రవీణ్, కొడారి భగవంతు, గ్రామపంచాయతీ కార్యదర్శి మారగోని సాయికుమార్, గ్రామస్థాయి అధికారులు, హెచ్ఎం స్వరూప రాణి, స్వరూప, స్వాతి, నీరజ, ఉమా, సరిత, భాగ్యలక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది, జిపిఓ ఎండీ జాంగిర్, గ్రామపంచాయతీ కారో బార్ ఎరుకల స్వామి గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి




భువనగిరి టౌన్ , అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలను సైబర్ మోసాల నుంచి అప్రమత్తం చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో సైబర్ ఫ్రాడ్‌పై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఒటిపి, పిన్, సివివి వంటి బ్యాంకింగ్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, కెవైసి పేరుతో జరిగే మోసాలు, ఫేక్ పోలీస్ కాల్స్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. "మోసగాడి మాట నమ్మితే నష్టం.. అప్రమత్తంగా ఉంటే రక్షణ" అని పేర్కొన్న ఎస్పీ.. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఆత్మీయ సన్మానం

మోత్కూరు, అక్టోబర్ 6 ( వార్త వేదిక సూర్య):



మోత్కూరు మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన బసాని రాములుకి దత్తప్పగూడెం సర్పంచ్ గుండు యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఉద్యోగరీత్యా రెండేళ్ల క్రితం వచ్చి ఉపాధ్యాయుడుగా దత్తప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా రెండేళ్లుగా పనిచేస్తున్న రాములు పనితీరును గుర్తించి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ విద్యాబోధనలో. విద్యార్థులకు చక్కటి భోధన అందించాలని కోరారు.ఇలాంటి ఉత్తమ అవార్డులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి, మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె సాజిద్ పాషా, వార్డు సభ్యులు బోనగిరి సంతోష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెప్పాల రాయప్ప , కాంగ్రెస్ పార్టీ నాయకులు నారమళ్ళ రవి, ఏలుగు లింగస్వామి,గనగాని యాదగిరి, నోముల ప్రశాంత్, సతీష్ , వీరయ్య ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించాలి

**సిపిఎం డిమాండ్**

మోత్కూరు, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):



ఎల్ నినో ప్రభావంతో వరి, పత్తిపంటలు దిగుబడి భారీగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, మోత్కూరు మండలాన్ని కరువు మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రాగిభావి గ్రామంలో ఎండిపోతున్న పత్తి పంటలను సిపిఎం మండలం కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి కల్పనలో పాలకుల వైఫల్యంతో, రైతులు వర్షబావంపై అదారపడి సాగుచేస్తున్నారని, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు రాక పోవడంతో పత్తిపంటకు త్రీవంగా నష్టం జరిగిందని, ప్రభుత్వం క్వింటాలు పత్తికి రూ.450 బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తుందని, దీంతో రవాణా ఖర్చులు పెరిగి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారి నిల్వల అదారంగా పత్తి కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని,గతంలో మాదిరిగా సిసిఐ ప్రతి ఎకరాకు 12 క్వింటాలు కొనుగోలు చేయాలని,ఎకరాకు 7 క్వింటాల కొనుగోలు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కితీసుకోవాలని వెంకటనర్సు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన మ్యాపింగ్ జియోట్యాకింగ్ విధానాన్ని అమలుచేసి,జిల్లాల వారీగా కాకుండా రైతులకు సమీపంలోని సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించే విధానాన్ని రూపొందించాలని కోరారు. పత్తి రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకొని రైతులకు నష్టం కలుగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,పానుగుల రమేష్, నాయకులు ఎన్నం వెంకట్ రెడ్డి,మెండు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో అగ్నిప్రమాదం నగదు పత్రాలు దగ్ధం

మోత్కూరు, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో మంగళవారం ఓ ఇంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి యజమానురాలు అన్నందాసు లక్ష్మి మంగళవారం ఉదయం దేవునికి దీపం వెలిగించి, ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. ఆమె వెళ్లిన కొద్దిసేపటికే ఇంట్లో మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇంట్లోని బట్టలు, గృహోపకరణాలు, బీరువాలోని విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. బీరువాలో ఉంచిన రూ.5 వేల నగదుతో పాటు భూమికి సంబంధించిన పట్టా పాస్‌బుక్, ప్లాట్లకు సంబంధించిన కీలక పత్రాలు సైతం మంటల్లో కాలిపోయినట్లు బాధితురాలు లక్ష్మి తెలిపారు. సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగి ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది సుమారు



గంటపాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఆరా తీస్తున్నారు. అగ్నిమాపక శాఖ ఎస్ఎఫ్ఓ ఆర్. భీముడు,జె.వెంకట్‌రెడ్డి,బి. అమరేందర్, డి. నరేష్,జె.అంజయ్య తదితరులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# నల్లగొండ

## కరువు మండలంగా ప్రకటించాలి



గట్టుప్పల, అక్టోబర్ 6. (వార్త వేదిక సూర్య):

గట్టుపల్ మండలాన్ని కరువు మండలం ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం అన్నారు. కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని పత్తి రైతులకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించి కరెంటు కోతలు నివారించి వరి రైతులను ఆదుకోవాలని తహశీల్దార్ రాములు రాములు కు కరువు మండల ప్రకటించాలని వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, నాయకులు ముస్కు బుచ్చిరెడ్డి, వల్లూరు శ్రీశైలం, బొల్లెపల్లి పుల్లయ్య ,చిక్కుల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

### దసరా సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ
### మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు




చండూరు, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):

చండూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని, వారి అంకితభావం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు అన్నారు. విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని చండూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఏ సమయమైనా, ఏ వాతావరణంలోనైనా ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమానికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పండుగ వేళ వారి ముఖాల్లో సంతోషం చూడటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ.. పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తూ పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు బుషిపాక వాసు, సామ సుజాతయాదవ రెడ్డి, కొన్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాతజనార్దన్, కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, కల్లెట్ల చంద్రకళ మారయ్య, మేనేజర్ జి. రాములు, సీనియర్ అసిస్టెంట్ ఏ. సాయిభారద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ ఎ. జగన్, వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ యమ్. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో 8 న మినీ ఉద్యోగ మేళా

### 10 వ తరగతి నుంచి బీటెక్ వరకు అర్హత..
### రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):

నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 8 న మినీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.సౌజన్య తెలిపారు. ఉదయం 10.30 గంటలకు నల్లగొండలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, బీటీఎస్ రోడ్డులోని బీవీఎస్/ఐటీఐ ప్రాంగణంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పలు ప్రైవేటు సంస్థల్లో వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం అందనున్నట్లు పేర్కొన్నారు. పవర్‌లింక్స్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఆదిత్య ఆర్గానిక్ ఎకో, క్యూఎస్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 0868-2233362, 7893420435 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.

# పీహెచ్‌సీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఆరోగ్య సిబ్బందికి కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశం



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఆసుపత్రి పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ వివరాలు, రోగుల రిజిస్ట్రేషన్, డెంగ్యూ, పాము కాటు కేసులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, డ్రగ్స్ రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఎదురవుతున్న సమస్యలు, నమోదవుతున్న వ్యాధుల కేసుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జలుబు, దగ్గు తదితర సీజనల్ వ్యాధుల కేసులు అధికంగా నమోదవుతున్నట్లు వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు.

**ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి**

గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆశా కార్యకర్తలకు కలెక్టర్ సూచించారు. ప్రతి ఆశా కార్యకర్త తన డైరీలో ప్రజల ఆరోగ్య సమస్యలు, గర్భిణుల వివరాలు, ఇతర ముఖ్యమైన ఆరోగ్య సమాచారాన్ని క్రమం తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. గర్భిణులకు అవసరమైన సమయంలో ఏరియా ఆసుపత్రికి తరలించేలా ముందస్తు అవగాహన కల్పించాలని సూచించారు. డెంగ్యూ వ్యాప్తికి అవకాశం లేకుండా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు దోమల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని చెప్పారు. గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

**నీటి పొదుపుపై అవగాహన కల్పించాలి**

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించేలా ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. అదేవిధంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజలకు, అర్హులైన బాలికలకు అవగాహన కల్పించి వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలోని అన్ని రిజిస్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు గుర్తించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా తహసీల్దార్ హేమలత, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జ్యోతి, హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి.సుచరిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్.ప్రవీణ్, సూపర్‌వైజర్ శాంతమ్మ, రికార్డ్ అసిస్టెంట్ బి.సోములు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న త్యాగం చిరస్మరణీయం

### నల్లగొండ జిల్లా కేంద్రంలో
### 180 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. వడ్డే ఓబన్న 180 వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర కుల పెద్దమనిషి వేముల లక్ష్మయ్య, స్థానిక 8 వ వార్డు కార్పొరేటర్ వజ్జా సంతోషిణి రమేష్ యాదవ్, కన్నెబోయిన అంజిబాబు తదితరులు పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం వడ్డే ఓబన్న చేసిన పోరాటం, ఆయన చేసిన త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఓబన్న పోషించిన పాత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లపు కోటయ్య, తమ్మిశెట్టి వెంకన్న, గుంజ శ్రీను, కొమ్మిర శ్రీను, వల్లపు లింగయ్య, వేముల రవి, వేముల కృష్ణ, లిఫ్టు సొసైటీ అధ్యక్షుడు గుంజ లక్ష్మణ్, తమ్మిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే వడ్డే ఓబన్న విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు తమ్మిశెట్టి మల్లేష్, తమ్మిశెట్టి రవివర్మ, గుంజ కిషోర్, గుంజ శ్రీహరి, వేముల అనిల్, వేముల మల్లేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం: మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

### అవార్డు గ్రహీతలకు పురస్కారాల అందజేత



చండూరు, అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య):

మండల స్థాయిలో విద్యాబోధనలో విశేష సేవలు అందించి, విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం చండూరులో అత్యంత ఘనంగా జరిగింది. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, ఎంపికైన 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. సమాజ వికాసంలో, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. అనంతరం ఎంఈవో ఊట్కూరు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి గౌరవించడం ద్వారా మిగతా వారికి కూడా ప్రోత్సాహం లభిస్తుందన్నారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు భవిష్యత్తులోనూ ఇదే అంకితభావంతో పనిచేస్తామని హర్షం వ్యక్తం చేశారు.మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్న వారిలో రావిరాల అరుణ (ఎస్ఏ-తెలుగు), ఎస్.కె. మజీద్ (ఎస్ఏ-తెలుగు), అనిల్ కుమార్ (ఎస్ఏ-ఇంగ్లీష్), ఎస్జీటీ ఉపాధ్యాయులు కే. సత్యవతి, ఎన్. అనిత, బి. చైతన్య, కే. శరత్ బాబు, జి. శ్రీనివాసులు, కె. అనిత, ఆర్. చౌకీసింగ్, అలాగే కేజీబీవీ నుంచి ఆరంజ్యోతి ఉన్నారు. ఎంపీడీవో బి.యాదగిరి, తుమ్మలపల్లి సర్పంచ్ బోయపల్లి రాజేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల నాయకులు, ఎంఆర్సీ సిబ్బంది, పలు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# కేవైసీఎస్ నూతన కమిటీ ఎన్నిక



గట్టుప్పల,అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

నల్గొండ జిల్లా కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేవైసీఎస్ అధ్యక్షులు బండారు శంకర్ కురుమ ఆధ్వర్యంలో మండల కురుమ యువ చైతన్య సమితి నూతన మండల కమిటిని ఎన్నుకున్నారు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కేవైసీఎస్ అధ్యక్షులు కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కురుమ యువ చైతన్య సమితి నూతన మండల అధ్యక్షులుగా కుండే చంద్రయ్య కురుమ ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిగా మల్లేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి బాల మహేష్ కురుమ, ఉపాధ్యక్షులు మాలియా హరికృష్ణ కురుమ,బోడిశ వెంకటేష్ కురుమ, కందాల కృష్ణ కురుమ, కార్యదర్శి అచ్చిని పవన్, కళ్యాణ్ కురుమ, కోశాధికారి వల్లూరి శ్రీశైలం ను ఎన్నుకున్నారు.రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ మాట్లాడుతూ వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కురుమలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ట్యాంక్ బండి పై దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కాలిన మల్లేశం కురుమ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నం శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దెందే మల్లేష్ కురుమ, గ్రామ పెద్దలు, యువకులు మరియు కురుమ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు, పండ్ల పంపిణీ



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):

పితృ పక్షం సందర్భంగా మేళ్లదుప్పలపల్లిలోని సాయి చైతన్య వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు నిత్యావసర సరుకులు, పండ్లను పంపిణీ చేశారు. నల్గొండ ఎఫ్‌సీఐ ఏజీఎం డా. రాఘవేంద్ర సింగ్ ఆధ్వర్యంలో ఎఫ్‌సీఐ ఉద్యోగులు సుమారు రూ.5 వేల విలువైన సరుకులు, పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా డా. రాఘవేంద్ర సింగ్ వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమాన్ని నిబద్ధతతో నిర్వహిస్తున్న నిర్వాహకుడు జులకంటి వెంకట్‌రెడ్డి సేవలను ఆయన అభినందించారు. ఆశ్రమ నిర్వహణకు భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. వృద్ధుల పట్ల సేవాభావంతో ముందుకు రావడం అభినందనీయమని ఆశ్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. మానవ సేవలో మరింత మంది భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ సిబ్బంది కాసిరెడ్డి, సజిత్, సతీష్‌రెడ్డి, మమత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు స్థల పరిశీలన

### 20-25 ఎకరాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ బి.చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య )

మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మంగళవారం పరిశీలించారు. మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామంలోని సర్వే నంబర్ 214 లో సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి స్థలం అనువుగా ఉందా, భూ రికార్డులు, లే అవుట్ తదితర వివరాలను పరిశీలించిన కలెక్టర్.. సంబంధిత రికార్డులన్నింటినీ సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థలానికి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఒకే ప్రాంగణంలో 2,500 మంది విద్యార్థులకు విద్య**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో పాఠశాలలో సుమారు 2,500 మంది విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం వీటిని ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తరగతి గదులు, డార్మెటరీలు, కిచెన్, డైనింగ్ హాల్, ల్యాబొరేటరీలు, లైబ్రరీ, క్రీడా మైదానాలు తదితర సౌకర్యాలు కల్పించనున్నారు. కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులతో పాఠశాలలను తీర్చిదిద్దేలా నిర్మాణాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ వెంట మైనింగ్ ఏడీ రవికుమార్, ఆర్ఐలు రామకృష్ణ, కృష్ణయ్య, డిప్యూటీ సర్వేయర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్వేయర్లు శ్రీనివాస్, సైదులు, నరసింహ తదితరులు ఉన్నారు.

# 24 వ డివిజన్‌లో మేయర్ ఫీల్డ్ విజిట్

### ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న మేయర్.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ మహ్మద్, మున్సిపల్ కమిషనర్ బి.వంశీకృష్ణతో కలిసి డివిజన్‌లో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. డివిజన్ కార్పొరేటర్ స్వాతి గోపగోని రాజశేఖర్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఈ పర్యటనలో పాల్గొన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ కాలనీల్లో ప్రజలను నేరుగా కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాలు చూపాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఫీల్డ్ విజిట్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.అశోక్‌కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జె.కృష్ణవేణి, ఏఈలు వగ్గు దిలీప్ భార్గవ, టి.ప్రవీణ్‌కుమార్, ఎం.డి.ఆసిమ్‌బాబా, రెవెన్యూ ఆఫీసర్ జి.శివరామ్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ జి.శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ ఎల్.మంజుల తదితర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంపుటి: 138
సంచిక: 2

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

GENARALNEWES

బుధవారం
7 అక్టోబర్ 2026

# కరువును ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలం



- ముఖ్యమంత్రి అచేతన స్థితిలో ఉన్నారు.. వరుణయాగం చేసి ప్రజలను వారి ఖర్మకు వదిలేశారు
- నవంబర్ వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి
- కరువు, రైతు సమస్యలపై ప్రత్యేక కేబినెట్ ఏర్పాటు చేయాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కరువును ఎదుర్కోవడంలో ముఖ్యమంత్రి, ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కరువు పరిస్థితులపై వెంటనే ప్రత్యేక కేబినెట్ సమావేశం నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నవంబర్ వరకు రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జిల్లాల్లో కరువు తాండవిస్తోందని, కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు 20 మీటర్ల లోతుకు పడిపోయాయని తెలిపారు. పంటలు ఎండిపోవడంతో రైతులు వాటిని దహనం చేసుకుంటున్న దుస్థితి నెలకొందన్నారు. జులైలో సాధారణం కంటే ఒక శాతం, ఆగస్టులో 38 శాతం, సెప్టెంబరులో 30 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని శాస్త్రవేత్తలు ఆరు నెలల ముందే హెచ్చరించినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖలతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కార్యాచరణ రూపొందించాల్సి ఉండేదని అన్నారు. అందుకు భిన్నంగా నాగార్జునసాగర్‌లో వరుణయాగం చేసి, వర్షాలు కురిస్తే కురిసినట్లు, లేకుంటే ప్రజల ఖర్మ అన్నట్లుగా వదిలేశారని విమర్శించారు. కరువు పరిస్థితులపై కనీసం సమీక్ష కూడా నిర్వహించని అచేతన స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.

హైదరాబాద్ అక్టోబర్ 4 ( వార్తా వేదిక సూర్య )

### నవంబర్ వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 20 లక్షల ఎకరాల్లో పంటలు సాగులో ఉన్నాయని, వాటిని కాపాడాలంటే నవంబర్ వరకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని కవిత డిమాండ్ చేశారు. బోర్ల ద్వారా పంటలకు నీరందించేందుకు విద్యుత్ అత్యవసరమని, కానీ అనేక గ్రామాల్లో ఆరు నుంచి ఏడు గంటలు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలోనూ ఏడు గంటలు విద్యుత్ రావడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యుత్‌ను అడుక్కుంటుందో, కొనుగోలు చేస్తుందో తమకు సంబంధం లేదని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం కరువు మండలాలను ప్రకటిస్తారని ఆశించామని, అయితే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని అన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే కరువు మండలాలను ప్రకటించాయని, తెలంగాణలోనూ వెంటనే గుర్తించాలని కోరారు. కరువు మండలాల ప్రకటనతో కేంద్ర బృందాల పరిశీలన, సహాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను గుర్తించడంలోనే ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

### దక్షిణాది రాష్ట్రాలను ఆదుకోవాలి

తీవ్ర కరువుతో అల్లాడుతున్న తెలంగాణతో పాటు మహారాష్ట్ర సహా దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీకి కవిత విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో కేంద్రం సహాయం అందించకపోతే ప్రజలు క్షమించరని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో అదనపు సాయం అందలేదని ఆరోపించారు. విద్యుత్ ఉత్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాల నుంచి దక్షిణాది రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల కారణంగా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతాయని గతంలోనే హెచ్చరించామని కవిత తెలిపారు. సింగరేణి విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తోందని, అప్పుడే బకాయిలు చెల్లించి ఉంటే ప్రస్తుత పరిస్థితి తలెత్తేది కాదని వ్యాఖ్యానించారు. విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల కూరగాయలు సహా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే 60 శాతం మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### తాగునీటి సమస్యపైనా ఆందోళన

కరువు ప్రభావం వ్యవసాయంతోనే ఆగిపోకుండా తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీకి చేరువయ్యాయని, కృష్ణా జలాలను కాపాడుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. నార్లాపూర్ రిజర్వాయర్ పనులపై ముందుగానే దృష్టి సారించి ఉంటే భూగర్భ జలాల పరిస్థితి మెరుగ్గా ఉండేదని, కల్వకుర్తి ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. మూడేళ్లలో ఈ పనులను పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. ఒకవైపు కర్ణాటకను అడిగి నీళ్లు తెస్తున్నామని చెబుతూ, మరోవైపు చంద్రబాబుకు నీటిని అందిస్తున్నారని విమర్శించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ఎండలు తీవ్రంగా పెరిగే అవకాశాలపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కరువు సమస్య ఒక్క శాఖకు సంబంధించినది కాదని, మొత్తం ప్రభుత్వ వైఫల్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలను తెలుసుకునేందుకు తమ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు గ్రామాల్లో పర్యటిస్తారని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని తెలిపారు.

### ప్రభుత్వ ఆసుపత్రులు, ఉపాధ్యాయుల సమస్యలపైనా విమర్శలు

రైతుల సమస్యలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిస్థితులపై తమ పార్టీ నాయకులు 'ఆపరేషన్ బ్లూ కోడ్' పేరుతో పరిశీలన చేపడుతున్నారని కవిత తెలిపారు. భూపాలపల్లి ఆసుపత్రిలో పైకప్పు కూలిన ఘటనను తమ పార్టీనే వెలుగులోకి తెచ్చిందని, రిమ్స్ ఘటనపై పోరాటం చేసిన తర్వాతే ప్రభుత్వం రూ.11 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. భూపాలపల్లి ఘటనకు సంబంధించిన వీడియో తీసిన పార్టీ కార్యకర్తను పోలీసులు బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడేవారిని బెదిరించకుండా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. జీవో 317 బాధితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పరిష్కరించగల సమస్యను మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంచారని అన్నారు. ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను గాంధీ జయంతి రోజున పోలీసులు ఈడ్చుకెళ్లి లాఠీచార్జి చేయడం సరికాదని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను పాటిస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం అదే రోజున ఇలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. జీవో 317 బాధితుల్లో పోలీసు సిబ్బంది కూడా ఉన్నారని, వారి సమస్యల పరిష్కారానికి సైతం తమ పార్టీ పోరాడుతుందని తెలిపారు.

### ఈవీఎంలకు బదులు పేపర్ బ్యాలెట్ విధానం రావాలి

దేశంలో ఎన్నికలు ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్ విధానంలో నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. ఈవీఎంలపై అనుమానాలు ఉన్నందున ఎన్నికల ప్రక్రియలో శాశ్వత మార్పులు తీసుకురావాలని, తాత్కాలిక పరిష్కారాలతో సమస్యలు పరిష్కారం కావని అన్నారు. పేపర్ బ్యాలెట్ విధానంతోనే పారదర్శక ఎన్నికలకు అవకాశం ఉంటుందని తమ పార్టీ భావిస్తోందని పేర్కొన్నారు. అమెరికా, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనూ పేపర్ బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. దేశంలో తిరిగి పేపర్ బ్యాలెట్ విధానం అమలుకు తమ పార్టీ తరఫున ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేస్తామని వెల్లడించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు ఇంకా సమయం పట్టవచ్చని భావిస్తున్నామని, ఖైరతాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా తమ పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు. ఎన్నికలను పార్టీ విధానాలు, అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలల్లో మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించేందుకు కూడా పార్టీ బృందాలను నియమిస్తామని కవిత వెల్లడించారు.39

## సూర్యాపేట



### సభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు

మోత్కూరు, అక్టోబర్ 6( వార్త వేదిక సూర్య):



విద్యార్థి సమస్యల పరిష్కారానికై మంగళవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఓయూలో తలపెట్టిన ఎంఎస్.ఎఫ్ జాతీయ మహాసభకు మోత్కూరు మండలం నుండి ఎంఎస్ఎఫ్,ఎమ్మార్పీఎస్ నాయ కులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు గణపాక నవీన్ మాదిగ,గజ్జెల్లి వినోద్ మాదిగ,ఎంఎస్ పి జిల్లా నాయ కులు జిట్ట శ్రీను మాదిగ, మండల అధ్యక్షులు చెడిపల్లి హుస్సేన్ మాదిగ తదితరులు ఉన్నారు.

### పత్తి సాగుపై క్షేత్రస్థాయి పరిశీలన

మోత్కూరు, అక్టోబర్ 6 ( వార్త వేదిక సూర్య):



మోత్కూరు మండలం లోని రాగిబావి, పాలడుగు గ్రామాలల్లో కపాస్ కాంతి – మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (ఎం.సి.పి ) కార్యక్రమం కింద చేపట్టిన పత్తి రైతులు జయమ్మ సూర్యనారాయణ చేపట్టిన క్లోజర్ స్పేసింగ్ పత్తి సాగుల ప్రదర్శనలను పత్తి చేనులను మంగళవారం డిఓసిడి నాగ్‌పూర్‌కు చెందిన సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ డా. ప్రియాంక అగర్వాల్ జిల్లా వ్యవసాయ అధికారి పుణ్యాల వెంకట రమణారెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిలో సరైన మొక్కల సాంద్రత,ఎరువుల యాజ మాన్యం,కలుపు నివారణ,చీడపీడల నివారణ, పంట ఆరోగ్యం,సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయిలో సలహాలు,సూచనలు చేశారు. క్లోజర్ స్పేసింగ్ పద్ధతిలో పత్తి సాగు ద్వారా వనరుల సమర్థ వినియోగం, పంట ఉత్పాదకత పెంపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రదర్శనలల్లో సూచించిన సాంకేతిక పద్ధతులను పాటిస్తూ పత్తిలో అధిక ఉత్పాదకత సాధించేందుకు కృషి చేయాలని రైతులకు అధికారులు సూచించారు. అనంతరం పాలడుగు,రాగిబావి గ్రామాలకు చెందిన పత్తి రైతులు మిడిదొడ్డి బిక్షం,బర్ల రవీందర్ రెడ్డి,బరిగల సూర్యనారాయణ ఉమేష్ స్వాతి లు చేస్తున్న పత్తి పంట సాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు కే. నిర్మల, మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. సింహ ప్రసాద్, జి సోమప్ప, జి కళ్యాణి లు పాల్గొన్నారు.

### సేవా సంకల్ప అభియాన్

వలిగొండ, అక్టోబర్ 6 వార్తావేదిక సూర్య)



ప్రజాసేవే శ్వాసగా వికసిత భారత్ లక్ష్యంగా దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్లుగా ప్రజాసేవలో మమేకమై ముందుకు సాగుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వలిగొండ మండలంలోని లోతుకుంట ,నాతాళ్లగూడెం, లింగరాజు పల్లి, బీసీ కాలనీ వలిగొండ అంగన్వాడి కేంద్రాలను సందర్శించి, అంగన్వాడి సేవలు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, తల్లులకు, అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలకు పలకలు, బిస్కెట్లను పంపిణీ చేసి అంగన్వాడి టీచర్లను, ఆయాలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

పేదలకు సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి టౌన్, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం భువనగిరిలోని రావిభద్రారెడ్డి గార్డెన్స్‌లో మంగళవారం ప్రారంభమైంది. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. భువనగిరి మున్సిపాలిటీ 30వ వార్డు పహాడినగర్‌కు చెందిన సల్మా సుల్తానాకు ఎమ్మెల్యే స్మార్ట్ రేషన్ కార్డును అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 30వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ లయిక్ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ మాజహర్, నాయకులు ఎండీ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్ శ్రీలత సుందర్ ప్రత్యేక చొరవ!

రూ.5.60 లక్షల విలువైన 26 సీసీ కెమెరాల ఏర్పాటు.. గ్రామమంతా నిఘా వలయంలోకి.

సీఐ మన్మథకుమార్ చేతుల మీదుగా ప్రారం



పంతంగి అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):

గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచే ఉద్దేశంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్, ఎస్సై నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సీసీ కెమెరాల వ్యవస్థను ప్రారంభించారు. గ్రామానికి చెందిన కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, సత్యనారాయణలు రూ.5.60 లక్షల విలువైన 26 సీసీ కెమెరాలను విరాళంగా అందించడం అభినందనీయమని సీఐ మన్మథకుమార్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో నేటి నుంచి సారస్ మేళా

పది రోజుల పాటు పల్లె ఉత్పత్తుల పండుగ

20 రాష్ట్రాల నుంచి 200కు పైగా స్టాళ్లు

దేశీ కళలు, చేనేతలు, సంప్రదాయ రుచులతో సందడి

అక్టోబర్ 11న బతుకమ్మ వేడుకలు..

హాజరుకానున్న మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):

గ్రామీణ భారతీయ కళలు, చేనేతలు, సంప్రదాయ రుచులు, మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొచ్చే సారస్ మేళాకు నగరం సిద్ధమైంది. అక్టోబర్ 7 నుంచి 18వ తేదీ వరకు ఐమాక్స్ థియేటర్ పక్కన ఉన్న హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో ఈ మేళా జరగనుంది. తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెర్ప్ మేళాను నిర్వహిస్తోంది. 20 రాష్ట్రాలకు చెందిన గ్రామీణ మహిళలు, కళాకారులు, స్వయం సహాయక సంఘాలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించేందుకు సారస్ మేళా వేదిక కానుంది. ఈసారి 200కు పైగా స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో తెలంగాణకు చెందిన 95 స్టాళ్లు, ఇతర రాష్ట్రాలకు చెందిన 100కు పైగా స్టాళ్లు ఉండగా.. వివిధ ప్రభుత్వ, సంస్థల ఆధ్వర్యంలో మరో 43 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు.

### చేనేతలు.. హస్తకళలు.. పల్లె రుచులు

మేళాలో పోచంపల్లి, గద్వాల, నారాయణపేట చేనేతలతో పాటు గ్రామీణ మహిళలు తయారు చేసిన హస్తకళలు, చెక్క బొమ్మలు, జూట్, లెదర్ బ్యాగులు, మట్టి వస్తువులు, బంజారా కళాకృతులు, ఎంబ్రాయిడరీ తదితర ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. పచ్చళ్లు, పొడులు, పిండి వంటలు, మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలు, సంప్రదాయ వంటకాలు కూడా సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. తెలంగాణ నుంచి 32 హస్తకళల స్టాళ్లు, 20 చేనేత స్టాళ్లు, 30 ఆహార ఉత్పత్తుల స్టాళ్లు, నాలుగు హెర్బల్ ఉత్పత్తుల స్టాళ్లు, మూడు ప్రొడక్షన్ ఐటమ్స్, ఆరు లైవ్ ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు.

### 22 రాష్ట్రాల గ్రామీణ ప్రతిభ

తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన గ్రామీణ కళాకారులు, మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాలు తమ ఉత్పత్తులతో పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్, అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిశా, రాజస్థాన్, సిక్కిం, తమిళనాడు, త్రిపుర, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ నుంచి స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఏఎల్‌ఈఏపీ, మెప్మా, నాబార్డ్, టీజీహెచ్‌డీసీ, టీజీఎస్‌సీఓ, ట్రైఫెడ్, విజయ డెయిరీ, వీహబ్ తదితర సంస్థల ఆధ్వర్యంలో 43 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు.

### పల్లె ఉత్పత్తులకు పట్టణ మార్కెట్



సారస్ మేళా గ్రామీణ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు హైదరాబాద్ వంటి భారీ పట్టణ మార్కెట్‌తో అనుసంధానం కల్పించే వేదికగా నిలవనుంది. ఉత్పత్తులకు వినియోగదారుల స్పందనను నేరుగా తెలుసుకోవడంతో పాటు ధర, ప్యాకేజింగ్, నాణ్యత, మార్కెటింగ్‌పై మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యక్ష అనుభవం లభించనుంది. మేళా ద్వారా బల్క్ ఆర్డర్లు, సంస్థాగత కొనుగోళ్లు, ఇతర మార్కెట్ అవకాశాలు లభించే అవకాశం ఉంది.

### 11న బతుకమ్మ వేడుకలు

అక్టోబర్ 7 నుంచి 18వ తేదీ వరకు జరిగే సారస్ మేళాలో ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 11న బతుకమ్మ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్కతో పాటు ఇతర మంత్రులు, ప్రముఖులు హాజరుకానున్నారు. పల్లె సంస్కృతి, గ్రామీణ మహిళల ప్రతిభ, దేశంలోని వివిధ ప్రాంతాల చేనేతలు, హస్తకళలు, సంప్రదాయ రుచులను ఒకే వేదికపై పరిచయం చేయనున్న సారస్ మేళా నగరవాసులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ పోషకాహారం సకాలంలో అందాలి

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకువ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా, సకాలంలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ రాంనగర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారులు, గర్భిణీలు, బాలింతల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లో నమోదైన వారిలో ప్రతిరోజూ ఎంతమంది కేంద్రానికి హాజరవుతున్నారనే వివరాలను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పప్పు ధాన్యాలు తదితర పోషకాహారం ప్రతి నెలా సక్రమంగా అందుతున్నదీ, లేనిదీ పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పోషకాహారం సకాలంలో





అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల్లో తీవ్ర పోషకాహార లోపం (సాూవీ), మోస్తరు పోషకాహార లోపం (ఎంయూవీ) ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బాలామృతం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి ఆరోగ్యం, ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం గుడ్డు, పప్పుతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్న కలెక్టర్, మంగళవారం పిల్లలకు అందిస్తున్న గుడ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి శ్రీనివాస్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కుంభం**

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6(వార్త వేదిక సూర్య):** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పట్టణం, మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో 13 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే ప్రయోజనాలు మరింత సులభంగా





అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి, చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్ జీలుగు సతీష్ పవన్, ఏఎంసీ చైర్‌పర్సన్ శ్రీరేఖ-బాబురావు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే కుంభం**



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6( వార్త వేదిక సూర్య):**



భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నూతనంగా నిర్మించిన బాల సదనం భవనాన్ని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాల సదనంలోని బాలికలతో ఎమ్మెల్యే మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాలల సంక్షేమం, భద్రత, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బాల సదనం ద్వారా పిల్లలకు మెరుగైన వసతి, విద్య, సంరక్షణ అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వెంకారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి--రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, జిల్లా సంక్షేమ అధికారి చ. శ్రీనివాస్, డీఈ శివకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీరేఖ--బాబురావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## చలో ఉస్మానియా విజయవంతం చేయాలి

**- ఆలేరు నుంచి భారీగా విద్యార్థుల తరలింపు**



**ఆలేరు, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):** ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న విద్యార్థుల జాతీయ సదస్సుకు ఆలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులను తరలించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కందుల నర్సింగరావు మాదిగ, పట్టణ అధ్యక్షుడు పుల్లూరు రవి మాదిగ, జిల్లా నాయకుడు మల్లేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల నాయకుడు గంధమల్ల కార్తీక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి వాచా రమేష్ మాదిగ, ఐటీఐ ప్రొఫెసర్ జయరావు మాదిగ, గంధమాల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షుడు, ఆలేరు ఎమ్మార్పీఎస్--ఎంఎస్ఎఫ్ నాయకులు మణికంఠ, రాజరాజు, కార్తీక్, పందుల ప్రశాంత్, బొమ్మల అభిషేక్, యాకరి నిఖిల్‌తో పాటు పలువురు విద్యార్థులు చలో ఉస్మానియా కార్యక్రమానికి తరలివెళ్లారు.

## సంతోష్ పార్థివ దేహానికి నివాళ్ళు

**సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్**



**మంథనిరూరల్ , అక్టోబర్-06, ( వార్త వేదిక సూర్య )**

మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో అనారోగ్యం తో పంగ.సంతోష్ మంగళవారం మరణించగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహాన్ని సందర్శించి మృత దేహానికి ఘనంగా నివాళులర్పించి వారి జ్ఞాపకాలను, మంచితనాన్ని గుర్తుచేసుకొని వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించడం జరిగింది. మృతుని కుటుంబానికి రూపాయలు 3000 వేలు ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి.తమ ప్రగాఢ సానుభూతి తెలిపిన సర్పంచ్ గట్టు దామోదర్ గౌడ్. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ గట్టు సత్యనారాయణ గౌడ్, వార్డ్ మెంబర్లు కనుకుట్ల నరేందర్, కడారీ లక్ష్మీ, బానయ్య, గ్రామ ప్రజలు ఉన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):**

విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని బీచ్ మొహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? ఆహారం నాణ్యత, రుచి ఎలా ఉంది? అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యత, పరిశుభ్రతకు సంబంధించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎన్ని స్కూల్ యూనిఫాం దుస్తులు అందజేశారనే వివరాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను





స్వయంగా పరిశీలించిన కలెక్టర్.. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి చదువుపై ఆరా తీశారు. ఇష్టమైన సబ్జెక్టులు, ఉపాధ్యాయుల బోధనా విధానం, భవిష్యత్తులో సాధించాలనుకుంటున్న లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, శిశు సంక్షేమ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి ఆధ్వర్యంలో జనగామలో భారీ ర్యాలీ

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలి**

**ఇండియా కూటమి నాయకులు**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ - 06 ( వార్త వేదిక సూర్య ):**

సేవ్ డెమోక్రసి వీక్ ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమాల్లో భాగంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసిసి జనరల్ సెక్రటరీ,టిపిసిసి ఇన్‌చార్జ్ సచిన్ సావంత్, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,

**వైటిడిఎ మెంబర్,టీపీసీసీ**

సభ్యులు డా. లక్ష్మీనారాయణ నాయక్, ఎస్ఎస్ఎ రాష్ట్ర చైర్మెన్ గంప.వేణుగోపాల్,,స్టేషన్ఘనపూర్ సర్ ఇన్‌చార్జ్ దుద్దిల్ల శ్రీనుబాబు జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలైనసీపీఐ(ఎం)సీపీఐ ఎంఎల్ లిబరేషన్,సీపీఐ,టీజేఎస్, సమాజ్ వాదీ పార్టీ తదితరపార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు.ఓటు చోరీపై రాహుల్ గాంధీ ముందుగానే ప్రజలను అప్రమత్తంచేశారు.ఈసందర్భంగా సచిన్ సావంత్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాదని,ప్రతి అర్హత కలిగినపౌరుడి ఓటు సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఓటు చోరీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఓటర్ల జాబితాలు, ఓటర్ల తొలగింపు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని సచిన్ సావంత్ పేర్కొన్నారు.ప్రజల ఓట్లను దొంగిలించే ప్రభుత్వంగా మోదీ ప్రభుత్వం మారిందని" ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడు

కోవాలంటే ప్రతి పౌరుడు ఓటు హక్కుపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంది ఈఅంశాన్ని ముందుగానే గుర్తించిదేశప్రజలకుఅర్థమయ్యేలా వివరించారని సచిన్ సావంత్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు, ఓటర్ల తొలగింపు, డూప్లికేట్ ఓటర్లు, చెల్లనిచిరునామాల వంటి అంశాలపై రాహుల్ గాంధీ ప్రజలదృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఓటర్ల జాబితాలపై ప్రజలకు స్పష్టత కల్పించాలని సచిన్ సావంత్ డిమాండ్ చేశారు.లిడీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ జనగామలో జరిగిన ఇండియాకూటమి భారీ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న ఓటు చోరీ ఆరోపణలపై బీజేపీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కులను, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ఇండియ కూటమి చేస్తున్న పోరాటంలో ప్రజలుభాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామలో జరిగిన ఇండియా కూటమి భారీ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ,దేశ

ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.లిరాష్ట్ర కార్యవర్గఅంబటికిషోర్,

మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, వగలబోయిన యాదగిరి, మసూద్ మనోహర్, రావుల భిక్షపతి, జూలకంటి శిరీష్ రెడ్డి,గాదె మనోహర్ రెడ్డి,ఐలయ్య,డీసీసీ ప్రధాన కార్యదర్శులు జిల్లెళ్ల సిద్ధారెడ్డి, భాస్కర్, మేడ శ్రీనివాస్, స్పోక్ పర్సన్ లు నరేంద్ర పవర్, జక్కుల వేణు,బెలిదే వెంకన్న ఆర్టిఎ మెంబర్ అభి గౌడ్,మేకల సమ్మయ్య, ఎదునూరి రవీందర్, జొన్నగా నీ కిష్టయ్యా, అర్జుల సుధాకర్



రెడ్డిలు పాల్గొన్నారు సీపీఐ(ఎం)తరఫున మోకు కనకారెడ్డి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, జోగు ప్రకాష్, బూడిద గోపి, సుంచు విజయేందర్, రమేష్, అజరుద్దీన్, నరేంద్ర తదితరులుపాల్గొన్నారు.సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ తరఫున జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల శ్రీ

సాంబయ్య, కళింగ రాజు, జీడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని తమ డిమాండ్లతో కూడినవినతిపత్రాన్ని జిల్లాకలెక్టర్‌కు అందజేశారు.ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగ పరిరక్షణ, ఓటు హక్కు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలుఐక్యంగాప్రజల్లోఅవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను కొనసాగిస్తాయని తెలిపారు.

ఈసందర్భంగా ఇతర నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 139
బుధవారం 7 అక్టోబర్, 2026



# యాదాద్రి భువనగిరి

# ఇందిరమ్మ ఇళ్లతో పేదలు ధనవంతులవుతారు

**రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -06 .,(వార్త వేదిక సూర్య ):**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటి, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. మంగళవారం రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి గాజుల రామారంలో 480 ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతు...ఔటర్ రింగ్ రోడ్డులోపల కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నా తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి పేదల సొంతింటి కల





నెరవేర్చేందుకు ఎంత వ్యయమైనా భరించాలని నిర్ణయించారని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం తర్వాత వాటి ధరలు రూ.50 లక్షల పైనే పలుకుతాయని, ఇది పేద, మధ్య తరగతి ప్రజలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. కొత్తగా నిర్మించే టవర్స్ సముదాయంలో ఆలయాలు, మసీదులు, చర్చి లాంటి ప్రార్థనా మందిరాలను నిర్మించుకునేందుకు ప్రత్యేకంగా స్థలం కేటాయించే పరిశీలించాల్సింది కలెక్టర్ ను ఆదేశించినట్టు ఆయన తెలిపారు. సొంత ఇల్లు కలిగి ఉండటం అనేది జీవితంలో అతి ముఖ్యమైన విషయమని ఆయన చెప్పారు. క్యూర్ పరిధిలోని కాలుష్య పరిశ్రలను వెలుపలికి తరలించి స్వచ్ఛమైన గాలి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలను ఒకటొకటిగా అమలు చేస్తున్నామని, అందులో ఇందిరమ్మ ఇళ్లు అత్యంత ప్రాధాన్యత కలిగిన పథకమని వెల్లడించారు.

## ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):** ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీలో ×చీణ×ూ కూటమి చేపట్టిన మార్చ్‌లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం స్వతంత్రత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు.ఎన్నికల సంఘానికి బాధ్యత వహిస్తున్న జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని ఎంపీ చామల తెలిపారు. ప్రస్తుతం 13 కోట్ల ఓట్ల తొలగింపు అంశం డ్రాఫ్ట్ దశలోనే ఉందని, ఇంకా 14 రాష్ట్రాల్లో ూ×= ప్రక్రియ కొనసాగాల్సి ఉందని పేర్కొన్నారు. ఓటు హక్కును రాజ్యాంగం ప్రజలకు కల్పించిందని, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఓట్ల తొలగింపు పేరుతో ఏ ఒక్క పౌరుడినీ రెండో తరగతి పౌరుడిగా చూడకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని ఎంపీ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నవారు దీర్ఘకాలం అధికారంలో కొనసాగేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ఓట్ల చోరీకి నిరసనగా కలెక్టరేట్ ముట్టడి



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6(వార్త వేదిక సూర్య):** ఓట్ల చోరీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం (జజుజ) తీసుకున్న వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, జజుజ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలైన సీపీఐ, సీపీఎం, టీజేఎస్, ఎస్పీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని విమర్శించారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరామర్శ



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 06, ( వార్త వేదిక సూర్య ):** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఉచ్వాస హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం మాజీ ఎంపీపీ తోట చంద్రయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.




## రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి పూర్తి సహకారం

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):** జిల్లా కేంద్రంలో నిర్మించతలపెట్టిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, కార్యాలయ భవన నిర్మాణానికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు అనురాగ్ జయంతి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతన పాలకవర్గం తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు నూతన పాలకవర్గం ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. ప్రతి నెల మొదటి మంగళవారం రెడ్ క్రాస్ సమావేశాలు నిర్వహించి, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు, అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, డీపీఓ శ్రీనివాసరెడ్డి, మేనేజింగ్ కమిటీ డైరెక్టర్లు రామ్‌రెడ్డి,



పూర్ణచంద్రరాజు, కుక్కటపు చంద్రశేఖర్, కే. ప్రభాకర్‌రెడ్డి, సీహెచ్. సోమనరసింహాచారి, లావణ్య, జే. అంజయ్య, డాక్టర్ అనిల్‌కుమార్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ గుర్తింపు పత్రాలను అందజేశారు.

## చికిత్స కోసం 2 లక్షలు మంజూరు



**మంథని రూరల్, అక్టోబర్ 6, ( వార్త వేదిక సూర్య )**

మంథని మండలంలోని ఖానాపాయి పేట గ్రామానికి చెందిన కుంటాల వెంకటయ్య నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి 2 లక్షలు మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. చికిత్స కోసం 2 లక్షలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్**

**మంథని ప్రతినిధి, అక్టోబర్- 06 , (వార్త వేదిక సూర్య)**



పభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం మంథని: మంథని మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ (బాలుర) కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష, అధ్యాపక బృందం చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా భోజనానికి సంబంధించిన ఇబ్బందులు తొలగి, వారు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. పౌష్టికాహారం అందడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉదయం అల్పాహార పథకం కూడా విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరిగిందన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంపై ప్రభుత్వం, దాతృ సంస్థలు చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థుల సంక్షేమం కోసం చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకు మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ సహకరిస్తుందని వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు మాచిడి రాజు గౌడ్, పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్, నాయకులు జంబోజు సమ్మయ్య, ప్రభుత్వ జూనియర్ (బాలుర) కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న సౌమ్యకు రూ.2 లక్షల మంజూరు

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**జనగామ ప్రతినిధి, అక్టోబర్-06: ( వార్త వేదిక సూర్య )** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలం ఉప్పరిగూడెంగ్రామానికి చెందిన సౌమ్య అనారోగ్య రీత్యా అత్యవసర చికిత్స నిమిత్తం రూ.2లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి మంగళవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల. యశస్విని రెడ్డి చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అనారోగ్యంతో బాధపడుతున్నపేద,మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సకోసం ప్రభుత్వంఅందిస్తున్న సహాయాన్నిఅర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా కృషిచేస్తామనితెలిపారు.ఆర్థికఇబ్బందుల కారణంగావైద్యం అందక ఎవరూ ఇబ్బందులు పడ కూడదనే ఉద్దేశంతో అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని, సౌమ్య త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## కొలనుపాక కురుమ సంఘం నూతన కార్యవర్గం

**- ఎమ్మెల్యే ఐలయ్య అభినందనలు**



**ఆలేరు, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య):** కొలనుపాక గ్రామ శ్రీ బీరప్ప కురుమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పరెద సతీష్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ ఎన్నిక వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. కురుమ సామాజిక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. సంఘం ఐక్యతతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కురుమ సంఘాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు కొలనుపాక గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పరెద సతీష్‌తో పాటు బండ వీరమల్లయ్య, బాలరాజు, బలరాం, ఒగ్గు మల్లేష్, సంపత్, శ్రీను, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**



# రంగారెడ్డి



## వార్తా వేదిక సూర్య కథనానికి స్పందించిన అధికారులు..

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**


వార్త వేదిక సూర్య
06 Oct 2026 - Page 9
https://epaper.vaarthavedikasurya.com/clip/27882
ప్రధాన రోడ్డుపై డ్రైనేజీ మురుగు.. పట్టించుకోని అధికారులు!
- గణేష్ నగర్--భావన ఋషి కాలనీ మార్గంలో దుర్గర పరిస్థితులు

గణేష్‌నగర్--భావన ఋషి కాలనీ మార్గంలో మురుగు నీటి సమస్యపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. రహదారిపై డ్రైనేజీ మురుగు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మేనేజర్ ఖాదర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సూపర్‌వైజర్ ఎం. వినాయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. రహదారిపై నిలిచిన మురుగు నీరు, చెత్తాచెదారం సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన వార్తా వేదిక సూర్యకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

**-డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి**

**- విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసుల సూచన**

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**
బాలాపూర్ మండలం జల్‌పల్లిలోని త్రిపుర జూనియర్ కళాశాలలో పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణ రెడ్డి, ఎస్ఐ బి. లక్ష్మయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడు తూ నేటితరం యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండటంతో పాటు డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాలు నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను చదివిస్తున్నారని, వారి ఆశయాలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, పహాడీషరీఫ్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలి




## కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను బర్తరఫ్ చేయాలి

**- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన**

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 06 (వార్త వేదిక సూర్య ) :**
రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యవర్గ అధ్యక్షురాలు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కన్యగారి లక్ష్మి, సీపీఐ రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె. విజయానంద్ గౌడ్, రాజేంద్రనగర్ మండల కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, రాజేంద్రనగర్ మండల బీసీ అధ్యక్షుడు జె. సదానంద్ గౌడ్, కాటేదాన్ కార్యదర్శి శ్రీరామ్, మండల నాయకులు మధు, శ్రీనివాస్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ప్రజలకు ఇబ్బందులు




**- కాటేదాన్‌లో ఒకేచోట నాలుగు రేషన్ షాపుల కార్డుల పంపిణీపై ఎస్. వెంకటేష్ అభ్యంతరం**

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్‌లో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై, పౌరసరఫరాల శాఖ అధికారులు, రేషన్ షాప్ డీలర్లతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. నాలుగు రేషన్ షాపులకు సంబంధించిన స్మార్ట్ కార్డులను ఒకే కేంద్రంలో పంపిణీ చేయడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రగతి కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి రేషన్ షాపుల కార్డులను ఒకచోట, బాబుల్ రెడ్డి నగర్, కాటేదాన్ ఆటో స్టాండ్ రేషన్ షాపుల కార్డులను మరోచోట పంపిణీ చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండేదన్నారు. గంటల తరబడి క్యూలో నిలబడి కౌంటర్ వద్దకు వెళ్లిన తర్వాత వేరే చోట కార్డు ఇస్తున్నారని చెప్పడంతో ప్రజలు మళ్లీ మరో క్యూలో నిలబడాల్సి వస్తోందని పేర్కొన్నారు. అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రెండు రేషన్ షాపుల కార్డులను ఒక కేంద్రంలో, మిగతా రెండు షాపుల కార్డులను మరో కేంద్రంలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, వెంకటరమణ గుప్తా, భాస్కర్ నేత, ఎస్. అశోక్ కుమార్, మల్లేష్ నేత, సింహాద్రి, సురేష్, సునీల్, రామకృష్ణ, నవీన్, సంతు, పవన్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను, కురుమప్ప, బాలరాజ్ యాదవ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ: బాబుల్ రెడ్డి నగర్‌లో ఘనంగా ప్రారంభం

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**




తెలంగాణ సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డి నగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ మహేష్ హాజరై అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ?ఈ సందర్భంగా మాజీ జి హెచ్ ఎం సి వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ మరియు రేషన్ డీలర్ సద్గుణ కాళిదాస్ మాట్లాడూతూ... ప్రభుత్వం పారదర్శకంగా, సులభంగా నిత్యావసర సరుకులు పొందేందుకు ఈ స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఎ.టి. నాగరాజు, సురేష్, కోట పవన్, దుర్గాప్రసాద్, సందీప్, శ్రీకాంత్ రెడ్డి, ఎమ్. శ్రీనివాస్, జగ్గు, నవీన్ తదితర స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## ఆలయ పవిత్రతే మన బాధ్యత..

**వీరభద్ర స్వామి ఆలయ పరిశుభ్రతకు ఐక్యంగా గ్రామస్తుల శ్రీకారం**

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**







చింతల్‌మెట్ గ్రామంలోని శ్రీ హస్తాల వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం స్వచ్ఛందంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. పురాతన ఆలయ పవిత్రతను కాపాడటంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఆలయ పరిరక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆలయానికి సంబంధించిన స్థలాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులు కోరారు.

ఆలయ పరిశుభ్రత, పరిరక్షణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించేందుకు స్థానికుల సహకారం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేశం నర్సింగ్ యాదవ్, తండ రాజు గౌడ్, బండకృష్ణ యాదవ్, మహేష్ గౌడ్, కాశీనాథ్, శ్రీను, ఉమేష్ రెడ్డి, శ్రీకాంత్ (లంబు), ఎం. మహేందర్, నరేష్, రంగస్వామి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహనకు ప్రాధాన్యం

**ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు--ఓటింగ్ విధానంపై చర్చ.**

**ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్.**




**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (వార్త వేదిక సూర్య) :**
రానున్న రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామమోహన్ రెడ్డితో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ కూడా కార్యక్రమంలో పాల్గొని ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియ, ఓటు హక్కు వినియోగించుకునే విధానం, ఓటింగ్ ప్రక్రియ తదితర అంశాలపై నాయకులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకోవడం, తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరంపై చర్చించారు. అలాగే పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ సంబంధిత అంశాలు, విద్యారంగ సమస్యలు, యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై నాయకులు పరస్పరం చర్చించారు. పట్టభద్రుల సమస్యలను ఎన్నికల వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎన్నికల ప్రక్రియపై ప్రతి అర్హత కలిగిన ఓటరుకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కు గురించి తెలుసుకుని, ఎన్నికల ప్రక్రియలో చురుకుగా భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు నమోదు నుంచి ఓటింగ్ వరకు ప్రతి అంశంపై ప్రజలకు సరైన సమాచారం అందించడం ద్వారా ఎన్నికలపై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి వి. జగదీశ్వర్ గౌడ్, సామ రామమోహన్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలోని బృందం తదితరులు పాల్గొన్నారు

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కీలకం

**మాజీ కార్పొరేటర్ - కంది శైలజ**

**సికింద్రాబాద్, అక్టోబర్ 06(వార్త వేదిక సూర్య)**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కీలకమని మాజీ కార్పొరేటర్ కంది శైలజ తెలిపారు. మంగళవారం బౌద్ధనగర్ డివిజన్ గాంధీ విగ్రహం నందు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంది శైలజ మాట్లాడుతూ..మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే అర్హులైన గ్రాడ్యుయేట్లు ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకుని గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తన ఓటును నమోదు చేసుకుని భవిష్యత్ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, పాకసాయి, సుంకు రామచందర్, సచిన్, ఆంజనేయులు, శైలేందర్, రబ్బానీ, రాము, బబిత, జయ, భూలక్ష్మి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 139
బుధవారం
07 అక్టోబర్ 2026



# ఫతేనగర్ డివిజన్ శివశంకర్ కాలనీలో ఘనంగా సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఉర్స్ ఉత్సవాలు

**బాలానగర్, అక్టోబర్ 06 (వార్త వేదిక సూర్య):**
కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్ కాలనీలో కొలువైన హజ్రత్ సయ్యద్ అహ్మద్ కబీర్ షా వారి వార్షిక ఉర్స్ మహోత్సవ కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, సనత్ నగర్ మాజీ డివిజన్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూతాడి రాములు పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయిభాయి అంటూ అన్ని మతాల ప్రజలు కలిసి జరుపుకునే ఈ ఉర్స్ ఉత్సవాలు గంగాజమునా తెహజీబ్ కు నిదర్శనం అన్నారు. సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. దర్గా పెద్దలు ఆరిఫ్ భాయ్ తో పాటు

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అఫ్జల్ జావేద్ అమీర్, దర్గా కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సేవలు అభినందనీయం



**- సేవా సంకల్ప్ అభియాన్‌లో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమం**

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**
చిన్నారుల సంరక్షణ, విద్య, పోషణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని నియోజకవర్గ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీర్ పరిధిలోని పీరంచెరువు, హైదర్‌షాకోట్, బైరాగిగూడ, హిమాయత్‌సాగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, వ్యక్తిత్వ వికాసంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. సమాజంలోని వివిధ వర్గాలకు సేవలు అందించడంతో పాటు ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న సేవా కార్యకర్తలు, సిబ్బందిని గౌరవించడమే సేవా సంకల్ప్ అభియాన్ ప్రధాన ఉద్దేశమని



తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బీజేఎంసీ అధ్యక్షుడు కొండె మహేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నరేష్ యాదవ్, బీజేపీ మహిళా మోర్చా నాయకులు స్వర్ణలతా రెడ్డి, పవన్ సాయి, మల్లారెడ్డి, మహిలింగం, గోపాల్, భగవంత రెడ్డి, మహిళా మోర్చా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# సంగారెడ్డి జిల్లాలో 10 వైద్య పోస్టుల భర్తీకి చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.లలితాదేవి**

**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య అక్టోబర్ 6 :**
జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలో సంగారెడ్డి జిల్లాలోని వివిధ కేంద్రాల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 10 వైద్య పోస్టుల భర్తీకి వాక్ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కె .లలితాదేవి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, పోస్టులకు సంబంధించిన వివరాలను పరిశీలించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



# పేదలకు సంక్షేమ పథకాలే ప్రాధాన్యం..

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు: ఎమ్మెల్యే జీఎంఆర్**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 6(వార్త వేదిక సూర్య ):**



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) అన్నారు. భూత్పూర్‌లోని కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్, అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, భూత్పూర్ మండలానికి 452 ఇళ్లు కేటాయించామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు రేషన్ కార్డులు, ఇళ్ల విషయంలో అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# యువత ముందుకువచ్చి రక్తదానం చేయాలి

**లయన్ చాల్లా శ్రీనివాస్ రెడ్డి.**

**కూకట్ పల్లి, అక్టోబర్ 06 (వార్త వేదిక సూర్య) :**
యువకులు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని లయన్స్ క్లబ్ 320బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అండ్ లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ లుజీడిమెట్ల లోని జె ఐ ఏ భవనం లో రెండు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి 320బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో తమ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిఏటా కనీసం 20 వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచితంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను స్థానిక ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించడం ద్వారా తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతో సహాయం చేసిన వారమవుతామని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గుండె, ఊపిరితిత్తులు, సాధారణ వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ అని కూడా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన వైద్య శిబిరం లో సుమారు 1000 మంది



కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. సుమారు 35 మంది వరకు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు. జీడిమెట్ల ఇండస్ట్రీయల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనేరు సాయి కిషోర్, సికింద్రాబాద్ నార్త్ క్లబ్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్, సిద్దారెడ్డి, ఎం.సత్యనారాయణ, ఎస్ ఆర్ భాషా తదితరులు పాల్గొన్నారు.




# జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా..

**10వ తరగతి నుంచి డిగ్రీ వరకు అర్హత..**

**18--35 ఏళ్ల వారికి అవకాశం...**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 6 (వార్త వేదిక సూర్య ):**
డాక్టర్ బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఈ నెల 9న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య, ప్లేస్‌మెంట్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.

కళాశాల సెమినార్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ఎల్ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో వాక్ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టాటా గ్రూప్‌తో పాటు పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హత కలిగిన 18 నుంచి 35 ఏళ్ల అభ్యర్థులు హాజరుకావచ్చని సూచించారు. అభ్యర్థులు విద్యార్హతల ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# అభివృద్ధి పనులకు శాఖల సమన్వయం కీలకం..



**సమావేశంలో ఎంపీ డీకే అరుణ..**

**మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):**
జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని 'దిశ' కమిటీ సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరి ప్రియతో పాటు మహబూబ్‌నగర్ మున్సిపల్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు.

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు. వివిధ శాఖల పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలిస్తూ, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని సూచించారు.

# పరిమితికి మించి ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవు...

**ఆటో డ్రైవర్లకు నవాబుపేట ఎస్ఐ నరేందర్ కౌన్సెలింగ్..**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 6(వార్త వేదిక సూర్య ):**



ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదకరంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని నవాబుపేట ఎస్ఐ నరేందర్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. మంగళవారం నవాబుపేట పోలీస్‌స్టేషన్‌లో దయపంతులపల్లి, కొండాపూర్, హాజీలాపూర్ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆటోలను నడపాలని సూచించారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఆటో డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు కృష్ణయ్య, రామకృష్ణ, మధు, శేఖర్, మల్లేష్, ఆంజనేయులు, శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## మట్టి పరీక్షా కేంద్ర భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 06 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం సమీపంలో రూ.65 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన మట్టి పరీక్షా కేంద్ర భవనాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్.. ఇప్పటివరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసార పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాల ఏర్పాటుపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించారు.

మట్టి పరీక్షా కేంద్రానికి సంబంధించి మిగిలిన పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులకు అవసరమైన నిధులను త్వరగా విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. భవనంలో అవసరమైన మరమ్మతులను గుర్తించి, వాటికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని సూచించారు.

అందుబాటులో ఉన్న స్థలాన్ని సక్రమంగా వినియోగించుకుంటూ మట్టి పరీక్షా కేంద్రానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిగిలిన పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి, మట్టి పరీక్షా కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8న ఖమ్మంలో జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఉపాధి అధికారి మాధవి.**

**హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్, లెలర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఎంపికలు.**

**వివిధ పోస్టులకు రూ.18 వేల నుంచి రూ.80 వేల వరకు వేతనం.**

**ఖమ్మం అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగం హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్, లెలర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ లలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అక్టోబర్ 8, 2026 (గురువారం) నాడు ఖమ్మంలోని టిటిడిసి, హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్‌లో వివిధ ఉద్యోగాలు :

హరేకృష్ణ మూవ్మెంట్ చారిటీస్ ఫౌండేషన్‌లో ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు హోటల్/ఫుడ్/హాస్పిటాలిటీ రంగంలో సంబంధిత బ్యాక్ గ్రౌండ్‌తో ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. 1--5 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ములకపల్లిలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు, నెలకు రూ. 20 వేల నుండి 35 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ ఇన్‌చార్జ్ పోస్టుకు హోటల్/ఫుడ్/హాస్పిటాలిటీ రంగంలో సంబంధిత బ్యాక్‌గ్రౌండ్‌తో ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన 21--35 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 5 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ అనుభవంతో అర్హులని తెలిపారు. ములకపల్లి వర్క్ లొకేషన్ కాగా, నెలకు రూ.20 వేల నుండి 35 వేల వేతనం ఉంటుందని పేర్కొన్నారు. మరో డిస్ట్రిబ్యూషన్ ఇన్‌చార్జ్ పోస్టుకు 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 1--3 సంవత్సరాల అనుభవంతో అర్హులని, వేతనం నెలకు రూ.18 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని తెలిపారు.

మెయింటెనెన్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు హోటల్/ఫుడ్/హాస్పిటాలిటీ రంగంలో సంబంధిత బ్యాక్‌గ్రౌండ్‌తో ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులు. 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ అనుభవం ఉన్న వారికి నెలకు రూ.20 వేల నుండి 30 వేలు వేతనంతో ములకపల్లిలో ఉద్యోగ అవకాశం ఉంటుందని తెలిపారు.

స్టోర్ ఇన్‌చార్జ్ పోస్టుకు హోటల్/ఫుడ్/హాస్పిటాలిటీ రంగంలో సంబంధిత అర్హత కలిగిన 21--35 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 3--5 సంవత్సరాల అనుభవంతో అర్హులని, నెలకు రూ.25 వేల నుండి40 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. స్టోర్ హెల్పర్ పోస్టుకు 21--30 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులని, 1--3 సంవత్సరాల అనుభవంతో నెలకు రూ.18 వేలు నుండి 23,000 వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు.

క్వాలిటీ విభాగంలో అవకాశాలు :

క్వాలిటీ ఇన్‌చార్జ్ పోస్టుకు బ్యాచిలర్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్హత కలిగిన 30--40 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 5--10 సంవత్సరాల అనుభవంతో అర్హులని తెలిపారు. ములకపల్లిలో విధులు నిర్వహించాల్సి ఉండగా, నెలకు రూ.60 వేల నుండి 80 వేల వరకు వేతనం లభిస్తుందని పేర్కొన్నారు.

క్వాలిటీ ఎగ్జిక్యూటివ్ పోస్టుకు బ్యాచిలర్ ఇన్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్హత కలిగిన 21--40 సంవత్సరాల వయస్సు గల పురుష అభ్యర్థులు, 3--5 సంవత్సరాల అనుభవంతో అర్హులని, నెలకు రూ.25 వేలు నుండి 40 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు.

# కొడుకు ఆత్మహత్యపై తల్లి పోలీసులకు ఫిర్యాదు

**భార్య, అత్తమామల వేధింపులే కారణమని ఆరోపణ.. మరో వ్యక్తితో అక్రమ సంబంధంపైనా అనుమానం...**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):**
పోమాల్ గ్రామ శివారులో ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని మృతి చెందిన ఘటనపై అతడి తల్లి నవాబుపేట ఎ లీ స ం ల న ం ఆశ్రయించారు. తన కుమారుడిని భార్య, అ త్ వ వా వ ం ల ం మానసికంగా, శారీరకంగా వేధించడం వల్లే తీవ్ర మనస్తాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు.



యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన వద్దగారి జంగమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. తన పెద్ద కుమారుడు ఇంటేనికి



ఈశ్వర్ (32)కు సుమారు 16 ఏళ్ల క్రితం పోమాల్ గ్రామానికి చెందిన ఇంటేనికి మల్కయ్య కుమార్తె రాణితో వివాహం జరిగింది. అనంతరం ఈశ్వర్ ఇల్లరికంగా పోమాల్‌లో భార్య కుటుంబంతో కలిసి నివసిస్తూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

కొంతకాలంగా ఈశ్వర్ సంపాదనను ఇంటికి ఇవ్వడం లేదంటూ అతడి భార్య రాణి, మామ మల్కయ్య, అత్త అంజమ్మ తరచూ వేధించేవారని జంగమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఇంటికి వచ్చి పడ్డావంటూ సూటిపోటి మాటలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈశ్వర్ కుటుంబ సభ్యులతో చెప్పి బాధపడేవాడని తెలిపారు.

గత మూడు రోజులుగా కూడా తనను వేధిస్తున్న విషయాన్ని ఈశ్వర్ తన తమ్ముడు దేశరాజ్‌కు తెలిపినట్లు తండ్రి పేర్కొన్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 5న మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో పోమాల్ గ్రామ శివారులో ఈశ్వర్ తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నట్లు గ్రామస్థుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. వెంటనే అతడిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మధ్యాహ్నం 3.40 గంటలకు మృతి చెందినట్లు వెల్లడించారని తెలిపారు.

తన కుమారుడి మృతికి భార్య రాణి, మామ మల్కయ్య, అత్త అంజమ్మల వేధింపులే కారణమని జంగమ్మ ఆరోపించారు. అంతేకాకుండా అదే పోమాల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో తన కుమారుడి భార్యకు అక్రమ సంబంధం ఉందనే అనుమానం కూడా తమకు ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై కూడా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

కుటుంబ సభ్యులతో చర్చించిన అనంతరం అక్టోబర్ 6న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు జంగమ్మ తెలిపారు. తన కుమారుడి మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. ఇట్టి విషయంపై నవాబుపేట ఎస్సై వి. నరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రెడ్‌క్రాస్ నూతన కార్యవర్గ సభ్యుల మర్యాదపూర్వక భేటీ

- **సేవా కార్యక్రమాలకు మరింత ఊతం**
- **నూతన కార్యవర్గానికి కలెక్టర్ అభినందనలు**
- **ఆరోగ్య, రక్తదాన సేవల విస్తరణపై చర్చ**
- **సమన్వయంతో ప్రజాసేవల లక్ష్యం**



**ఆదిలాబాద్, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):**
ఆదిలాబాద్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను కలెక్టర్ అభినందిస్తూ, సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రెడ్‌క్రాస్ సంస్థ మానవతా సేవల ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ఆరోగ్య పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో సేవలు అందించడం ద్వారా సంస్థ విశ్వసనీయతను సంపాదించుకుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలకు మరింత విస్తరించే దిశగా కృషి చేయాలని సూచించారు.

నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో రక్తదాన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, అత్యవసర సేవలు, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవా సంస్థలతో సమన్వయం పెంచుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సమావేశంలో చర్చించారు.

అవసరమైన సమయంలో వేగవంతమైన సహాయక చర్యలు అందించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రతినిధులు ఆడే క్రాంతి కుమార్, మనోహర్, ఇతర సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సేవలు మరింత విస్తరించి ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షలు వ్యక్తమయ్యాయి.

# వరద ముంపుకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం





**- రూ.2.52 కోట్లతో రహదారులు, కాలువల పనులకు శ్రీకారం**

**- రూ.18 కోట్లతో రహదారి విస్తరణకు సన్నాహాలు**

**- ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం**

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**వరంగల్, అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 57వ డివిజన్ పరిధిలో సమ్మయ్యనగర్, గోకుల్‌నగర్ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సుమారు రూ.2.52 కోట్ల వ్యయంతో అంతర్గత రహదారులు, పక్క కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ పనులు దోహదపడతాయని చెప్పారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. గోకుల్‌నగర్, సమ్మయ్యనగర్ ప్రాంతాల్లో ప్రతి వర్షాకాలంలో ఎదురవుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి వచ్చే వర్షపు నీరు, సుబేదారి పోలీస్ స్టేషన్ వైపు నుంచి వచ్చే నీరు గోకుల్‌నగర్ కూడలిలో కలవడంతో కాలనీలు తరచూ నీట మునిగే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. దీనివల్ల ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు చేపడుతున్న సమగ్ర కాలువల నిర్మాణంతో ఆ సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుంచి వడ్డేపల్లి చర్చి వరకు రహదారి విస్తరణకు సుమారు రూ.18 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. రహదారి విస్తరణతో పాటు గోకుల్‌నగర్, వడ్డేపల్లి కూడళ్లను సుందరీకరించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రహదారులు, కాలువలు, ఇతర అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. భవిష్యత్‌లో పెరుగుతున్న జనాభా, వాహనాల రాకపోకలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

అభివృద్ధి పనుల అమలులో ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పనుల సమయంలో కొంత అసౌకర్యం కలిగినా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాలని కోరారు. వ్యక్తిగత సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అయితే ప్రజలకు ఉపయోగపడే పనులను అడ్డుకోవడం వల్ల సమాజానికే నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. గోకుల్‌నగర్, సమ్మయ్యనగర్ ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వరద ముంపు సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించబోతోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులు, సమర్థవంతమైన కాలువల వ్యవస్థ, సౌకర్యవంతమైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని అన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 138
బుధవారం 07 అక్టోబర్ 2026

# 2027లోగా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి

**త్వరలో సాగునీరు.. గ్రామాల సమస్యల పరిష్కారమే 'పల్లె పల్లెకు పొన్నం అన్న' లక్ష్యం**

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి..**

**ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలి**

**రహదారులు, సీసీ రోడ్లు, పాఠశాల ప్రహరీలకు కోట్లాది రూపాయల నిధులు**





**హైదరాబాద్ అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శ్రీరాములపల్లి, చెంచల్‌చెరువుపల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించిన మంత్రి.. అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

**2027లోగా గౌరవెల్లి పూర్తి**

గత కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేసి త్వరలోనే సాగునీటిని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. కాచాపూర్, సీసీపల్లి ప్రాంతాల్లో సుమారు 1,100 ఎకరాలకు, మైసంపల్లి, సముద్రాల గ్రామాల పరిధిలో 2,197 ఎకరాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, పొలాల్లో ఫార్మ్ పాండ్లు, గ్రామాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు.

**ఆయిల్‌పామ్ సాగుతో ప్రయోజనం**

రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. మూడో సంవత్సరం నుంచి ఎకరాకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని, దీర్ఘకాలం దిగుబడి వచ్చే ఈ పంటకు నీటి అవసరం తక్కువగా ఉంటుందని తెలిపారు. నర్మెట్టలోని ఆయిల్ ఫ్యాక్టరీ సమీపంలో ఉండటంతో పంటను దూర ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉండదని చెప్పారు.



**రూ.8.5 కోట్లతో రహదారి**

కోహెడ నుంచి మైసంపల్లి వరకు, అలాగే సీసీపల్లి--కాచాపల్లి--మైసంపల్లి గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణానికి రూ.8 కోట్ల నుంచి రూ.8.5 కోట్ల వరకు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. సుమారు 9.5 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కాచాపూర్ నుంచి పందిళ్ల వరకు వంతెన, బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లతో టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

శ్రీరాములపల్లిలో రూ.26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అసంపూర్తిగా ఉన్న వీ.ఓ. భవనం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు.

చెంచల్‌చెరువుపల్లిలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.21 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్‌లు, గ్రామపంచాయతీ నిధులతో రూ.3 లక్షలతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. రూ.9 లక్షలతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా ప్రారంభించారు.

కాచాపూర్‌లో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధులతో రూ.44.70 లక్షలతో చేపట్టిన దేవుల చెరువు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారు.

**అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. చెంచల్‌చెరువుపల్లికి 16, మైసంపల్లికి 13 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. మైసంపల్లిలో 300కుపైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నట్లు తెలిపారు.

మైసంపల్లిలో 298 మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 226 మంది రైతులకు రుణమాఫీ, 664 మందికి రైతుభరోసా అందిస్తున్నట్లు చెప్పారు. 483 మందికి 8.64 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. వివిధ అభివృద్ధి పనులకు రూ.388.49 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

**ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలు గర్భాశయ క్యాన్సర్ నివారణకు అవసరమైన టీకాలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి షుగర్, రక్తపోటు వంటి వ్యాధులను ముందుగానే గుర్తించాలని అధికారులను ఆదేశించారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పాలు, గుడ్లు, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

**ప్లాస్టిక్ వినియోగానికి అడ్డుకట్ట**

చెంచల్‌చెరువుపల్లి, మైసంపల్లి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. చెంచల్‌చెరువుపల్లికి స్టీల్ బ్యాంక్ ద్వారా 500 స్టీల్ పాత్రలు అందించినట్లు తెలిపారు. గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని నిరోధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గ్రామాల్లో బతుకమ్మ ఘాట్, హైమాస్ట్ లైట్లు, పాఠశాలల ప్రహరీలు, శ్మశానవాటికలు, వాటర్ ప్లాంట్లు, గ్రామపంచాయతీ భవనాలు తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. కార్యక్రమాల్లో హుస్నాబాద్ ఆర్డీవో, డీఆర్‌డీఓ, డీపీఓ, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భానూరు అభివృద్ధికి బిడిఎల్ సహకారం కోరిన జీఎంఆర్

**- సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల కల్పనకు విజ్ఞప్తి**

**- 25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్**

**- గ్రామాభివృద్ధిపై బిడిఎల్ యాజమాన్యంతో ఎమ్మెల్యే చర్చలు**



**పటాన్‌చెరు, అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):**

భానూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి బిడిఎల్ పరిశ్రమ యాజమాన్యం మరింత సహకారం అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులకు బిడిఎల్ సంస్థ తన సామాజిక బాధ్యత నిధులను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం భానూరు గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి బిడిఎల్ పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్‌ను కలిసి గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా భానూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు అవసరమైన రహదారులు, విద్యా వసతులు, పారిశుధ్య సదుపాయాలు, సామాజిక మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు వాటి పరిసర గ్రామాల అభ్యున్నతి కూడా సమానంగా జరగాలని, స్థానిక ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ప్రధానంగా కంచర్లగూడెం ప్రాథమిక పాఠశాలకు నూతన భవన నిర్మాణం, స్మశానవాటిక అభివృద్ధి, భానూరు--కంచర్లగూడెం మధ్య బీటీ రహదారి మరమ్మతులు, తాగునీటి సదుపాయాల మెరుగుదల వంటి అత్యవసర పనులకు బిడిఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్య క్రమంలో పనులు చేపడితే గ్రామ రూపురేఖలు మారతాయని పేర్కొన్నారు. అదేవిధంగా భానూరు గ్రామానికి చెందిన పలువురు కార్మికులు దాదాపు 25 సంవత్సరాలుగా బిడిఎల్ పరిశ్రమలో సేవలందిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. సుదీర్ఘకాలంగా సంస్థ అభివృద్ధికి కృషి చేసిన కార్మికులను పక్కనపెట్టి కొత్త కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించే పరిస్థితి నెలకొనడం బాధాకరమని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సంస్థకు సేవలందిస్తున్న కార్మికుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించి వారికి న్యాయం చేయాలని యాజమాన్యాన్ని కోరారు.

భానూరు గ్రామం బిడిఎల్ పరిశ్రమకు అత్యంత సమీపంలో ఉన్నందున సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. విద్య, ఆరోగ్యం, రహదారులు, పారిశుధ్యం, తాగునీటి వంటి రంగాల్లో సీఎస్ఆర్ నిధులను వినియోగించడం ద్వారా గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పరిశ్రమల అభివృద్ధి, గ్రామాల అభ్యున్నతి పరస్పరం అనుసంధానమై ఉండాలని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై బిడిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు జీఎంఆర్ తెలిపారు. భానూరు గ్రామ అభివృద్ధికి సంస్థ తరపున సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, త్వరలోనే సీఎస్ఆర్ నిధుల కేటాయింపుపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో భానూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# సైబర్ మోసాల గుట్టురట్టు



**- దక్షిణాదిని కుదిపేసిన మెగా ఆపరేషన్**

**- వంద మందికి పైగా అరెస్టు.. మ్యూల్ ఖాతాల ముఠాలపై ఉక్కుపాదం**

**- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాల సోదాలు**

**- విదేశీ సైబర్ నేరగాళ్లతో సంబంధాలపై లోతైన దర్యాప్తు**

**హైదరాబాద్ అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):**

దేశవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ మోసాల వెనుక పనిచేస్తున్న భారీ నెట్‌వర్క్‌పై సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంచలనాత్మక చర్యలు చేపట్టింది. సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు, గుర్తింపు పత్రాలు, ఆర్థిక లావాదేవీలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్న ముఠాలను లక్ష్యంగా చేసుకుని గత రెండు వారాలుగా నిర్వహించిన మెగా ఆపరేషన్‌లో వంద మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఒకేసారి చేపట్టిన ఈ సోదాలు సైబర్ నేరాల చరిత్రలోనే అతిపెద్ద చర్యలలో ఒకటిగా నిలిచాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రజల నుంచి కోట్ల రూపాయలు కాజేస్తున్న అంతరాష్ట్ర సైబర్ మోసగాళ్లకు ఈ ముఠాలు కీలక సహాయకులుగా వ్యవహరిస్తున్నట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

సైబర్ నేరగాళ్లు నేరుగా డబ్బును తమ ఖాతాల్లోకి మళ్లించకుండా అమాయకుల పేర్లతో తెరిచిన బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీటినే మ్యూల్ ఖాతాలుగా పిలుస్తారు. నిరుద్యోగులు, పేద ప్రజలు, గ్రామీణ ప్రాంతాల యువకులను ప్రలోభపెట్టి వారి పేర్లతో ఖాతాలు తెరిపించి, వాటిని సైబర్ మోసాలకు వినియోగిస్తున్నట్లు తేలింది. ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, పాస్‌బుక్‌లు, మొబైల్ నంబర్లు, గుర్తింపు పత్రాలను సేకరించి నేరగాళ్లకు అందించే ప్రత్యేక నెట్‌వర్క్ పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవస్థ ద్వారానే మోసపూరితంగా సేకరించిన డబ్బు దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశాలకు తరలుతున్నట్లు సమాచారం.

ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యుడిని లక్ష్యంగా చేసుకుని జరిగిన భారీ మోసం కేసు దర్యాప్తులో ఈ నెట్‌వర్క్ బట్టబయలైంది. నకిలీ పెట్టుబడి పథకాల పేరుతో బాధితుడి నుంచి సేకరించిన రూ.11 కోట్లకు పైగా నగదు వివిధ మ్యూల్ ఖాతాల ద్వారా తరలించబడినట్లు విచారణలో బయటపడింది. డబ్బు బదిలీ మార్గాలను విశ్లేషించిన అధికారులు ఒక్కొక్క ఖాతా వెనుక ఉన్న మధ్యవర్తులను గుర్తించి భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ కేసులో అరెస్టయిన వ్యక్తుల వివరాలు, వారి ఆర్థిక లావాదేవీలు, సంబంధిత బ్యాంకు ఖాతాల సమాచారాన్ని సేకరిస్తూ మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

సోదాల సమయంలో పెద్ద సంఖ్యలో డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లు, ఖాళీ చెక్కులు, మొబైల్ ఫోన్లు, గుర్తింపు పత్రాలు, ఖాతాల వివరాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ నేర కేసుల్లో ఇదే నెట్‌వర్క్ ప్రమేయం ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్టులు, ఉద్యోగాల పేరుతో మోసాలు, నకిలీ వ్యాపార పెట్టుబడి పథకాలు, ప్రేమ ఉచ్చుల ద్వారా జరిగే మోసాల్లో ఈ ఖాతాలను వినియోగించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు వెల్లడించారు.

అరెస్టు చేసిన నిందితులందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలించి ప్రత్యేక బృందాలు విచారిస్తున్నాయి. ఈ మోసాల వెనుక విదేశీ సైబర్ నేర ముఠాల హస్తం ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా దుబాయ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉన్న సూత్రధారులు దేశంలో ఉన్న మధ్యవర్తుల ద్వారా ఈ ఖాతాలను నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విదేశీ నేరగాళ్లతో జరిగిన ఆర్థిక లావాదేవీలు, సంభాషణల వివరాలను సేకరించేందుకు అంతర్జాతీయ స్థాయిలో కూడా సమాచారం మార్పిడి జరుగుతున్నట్లు తెలిసింది.

సైబర్ నేరాలు కేవలం కంప్యూటర్లకే పరిమితం కాకుండా భారీ ఆర్థిక నేరాలుగా మారుతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొద్దిపాటి డబ్బు ఆశతో తమ పేర్లపై బ్యాంకు ఖాతాలు, పత్రాలు ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి ఖాతాలు సైబర్ మోసాలకు వేదికగా మారితే ఖాతాదారులే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని, ఈ కేసులో ఇంకా అనేక మంది కీలక వ్యక్తులను గుర్తించే దిశగా దర్యాప్తు వేగవంతం చేసినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది.

# పోలీసు సిబ్బందికి రెయిన్ కోట్స్ పంపిణీ

**సంగారెడ్డి, అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):**

వర్షాకాలంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సురక్షితంగా, సమర్థవంతంగా పనిచేసేందుకు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లా పోలీసు అధికారి పరితోష్ పంకజ్, ఐపీఎస్ మంగళవారం పోలీసు సిబ్బందికి రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ప్రజలకు నిరంతర సేవలు అందించే పోలీసు సిబ్బందికి అవసరమైన రక్షణ సామగ్రి అందించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అత్యవసర సేవలు వంటి విధుల్లో పోలీసు సిబ్బంది నిరంతరం ప్రజల మధ్య ఉంటారని ఎస్పీ పేర్కొన్నారు. వర్షాల సమయంలో తడవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వారి ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని రెయిన్ కోట్స్ అందిస్తున్నామని వివరించారు. పోలీసు సిబ్బంది ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారని, అలాంటి సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో సౌకర్యాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- అదనపు గదుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**

**- విద్యార్థినులతో ముచ్చటించి ఉన్నత విద్యపై అవగాహన**

**- పౌష్టికాహారం, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

**దామరగిద్ద, అక్టోబర్ 6 ( వార్తా వేదిక సూర్య ):**

దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినుల సౌకర్యాలు, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల భవనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, నిర్మాణ పనులు తుది దశలో ఉన్నందున వాటిని వేగవంతం చేసి విద్యార్థుల వినియోగానికి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతుల నిర్వహణలో ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో కొత్త గదులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్‌ను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులను వివరణ కోరారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు ఎలాంటి లోటు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త భవనంలోని కింది అంతస్తులో ఉన్న అదనపు గదులను వెంటనే తరగతుల నిర్వహణకు ఉపయోగించుకోవాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. విద్యార్థుల అభ్యాసానికి అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రతి అంశాన్ని పరిశీలించారు.

అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థినులతో ముచ్చటించి వారి భవిష్యత్ లక్ష్యాలు, విద్యా ప్రణాళికలను తెలుసుకున్నారు. న్యాయ విద్య, వైద్య రంగం, నర్సింగ్ వంటి ఉన్నత విద్యా అవకాశాలపై ఆసక్తి వ్యక్తం చేసిన విద్యార్థినులను అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. విద్యే జీవితాన్ని మార్చగల శక్తి అని పేర్కొంటూ ప్రతి విద్యార్థిని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. వృత్తి విద్య తరగతులను కూడా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో త్వరలో నర్సింగ్ కళాశాల అందుబాటులోకి రానున్న నేపథ్యంలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థినులతో నేరుగా మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని పరిశీలించి మెస్ కమిటీ సభ్యులను ప్రశ్నించారు. కూరగాయలు, నిత్యావసర సరుకుల నాణ్యత, నిల్వల పరిస్థితిని పరిశీలించి ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. అనంతరం నిల్వ గదిని తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. పాఠశాలలోని తాగునీటి శుద్ధి యంత్రం పనిచేయడం లేదని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే కొత్త యంత్రం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. భోజనశాలను పరిశీలించి పక్షులు లోపలికి రాకుండా నిర్మాణ మార్పులు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, పౌష్టికాహారం, తాగునీటి సదుపాయాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State -508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:-TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com